# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 25 మార్చి 2023


## రజకులను, గాండ్ల కులస్తులను ఎస్సీల్లో చేర్చాలి

**- మాజీ రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లూరు రెడ్డి వరప్రసాద్**

రాయచోటి, మార్చి 24(ప్రభాతవార్త):

రజకులను గాండ్ల కులస్తులను ఎస్సీలో చేర్చాలని మాజీ రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లూరు రెడ్డి వరప్రసాద్ అన్నారు. బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే దశాబ్దాల కాలం నుంచి రాజకీయ పార్టీల హామీగా మిగిలిన రజకులను తెలికులను ఎస్సీలో చేరా ్చలన్న నిర్ణయాన్ని కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ్కి విజ్ఞప్తి చేశారు. ఆయా సామాజిక వర్గాల రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తీర్మానాలను కేంద్రం కూడా త్వరితగతిన పార్లమెంట్ ఆమోదం ద్వారా చట్టం చేసిన ఆయా సామాజిక వర్గాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరారు. సామాజిక అసమానతల దృష్ట్యా కులాల వారీగా జనగణన చేప్టి ఎవరి లెక్కలు ఏంటో తేల్చాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం



పీలేరు,మార్చి 24 ప్రభాతవార్తః

ఏప్రిల్ 3 నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప అన్నారు. శుక్రవారం కోటపల్లె బాలుర ఉన్నత పాఠశాలలో పీలేరు డివిజన్‌లో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పది పబ్లిక్ పరీక్షలు పట్ల విద్యార్థులు భయం విడనాడాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్ట పడి చదవాలన్నారు. పాఠశాలకు వసతిగృహానికి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. అనంతరం ఎంఎస్ భారతి 160 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు ఎం. ఆర్. మనోహర్‌రెడ్డి ఏబీసీ డబ్ల్యూఓసురేష్‌బాబు, హెచ్ఎం శివశంకరయ్య, హెచ్‌డబ్ల్యూఓలు మునస్వామి నాయక్, సుబ్బరామయ్య, భారతి, ఉమామహేశ్వరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గృహనిర్మాణ లక్ష్యాన్ని సాధించండి

**జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి : కలెక్టర్ విజయ్ రామరాజు**

కడప, మార్చి 24 ప్రభాతవార్త :

పేదలందరికి ఇళ్ళు నిర్దేశిత లక్ష్య సాధన దిశగా ప్రతి అంశంలోనూ పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు క్షేత్రస్థాయి ఇంజినీర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ వి.సి. హాల్ నుండి.. హౌసింగ్ పి.డి. కృష్ణయ్యతో కలిసి.. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి,మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు.. నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా.. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే





అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని.. ఆదేశించారు. జగన్నన గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను ఆధికమించాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇంపార్టెన్స్ ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్దితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. అధికారులు చేసిన పనిని ఆన్ లైన్లలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## రీ సర్వేలో భాగంగా ఏప్రిల్ 30 లోపు హద్దు రాళ్ళను పాతాలి

**మండలాల్లో అసైన్మెంట్ భూములకు సంబంధించి అర్హులను గుర్తించాలి**

**ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం పక్కాగా చేయాలి : తాసిల్దార్ల సమీక్షలో కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశాలు**

రాయచోటి, మార్చి 24 ప్రభాతవార్త :



జిల్లాలో రీసర్వే పూర్తి చేసిన గ్రామాలు, మండలాలలో ఏప్రిల్ 30 లోపు హద్దురాళ్ళను తప్పనిసరిగా పాతించాలని కలెక్టర్ గిరీష పి.ఎస్ తాసిల్దారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి స్థానిక కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ అంశాలపై తాసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే సర్వే పూర్తయిన గ్రామాలు, మండలాలలో వెంటనే హద్దురాళ్లను పాతించే కార్యక్రమం మొదలు పెట్టాలని, కనీసం రోజుకు 50 రాళ్ళను పాతే విధంగా తాసిల్దార్లు కృషి చేయాలని సూచించారు. ఆర్డీవోలు ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించాలన్నారు. మండలంలో డ్రోన్ ఫ్లై ఎక్కడెక్కడ జరుగుతోంది, గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లను సరిగా చెక్ చేయాలని చెప్పారు. 22ఏ మరియు ఖాతా సంఖ్యలను పక్కాగా పూర్తి చేయాలన్నారు. 22 ఏ లేయర్ పూర్తి చేయడానికి ముందే క్లరికల్ తప్పులను సరిదిద్దుకోవాలని చెప్పారు. రీ సర్వేకు సంబంధించి తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో తరచూ పర్యటనలు నిర్వహించాలని, సర్వే పనుల పూర్తికి మండల సర్వేయర్లను వినియోగించుకోవాలన్నారు. ఎక్కడైనా మండల సర్వేయర్లు బాధ్యతాయుతంగా పనిచేయకపోతే చర్యలు తీసుకొని తనకు నివేదిక పంపించాలని తెలిపారు. మండలాలలో ఇప్పటికే గుర్తించిన అసైన్మెంట్ భూములకు అర్హులను గుర్తించాలన్నారు. మండలంలో అసైన్మెంట్ కమిటీతో ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని, ఇంకను అవసరమైన చోట్ల స్మశాన వాటికలకు భూములు గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు 6(బి) ఫారంలో సంతకాలు పొందాలని సూచించారు. ఈ ప్రక్రియను మార్చి 31వ తేదీ లోపు పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. ఇందుకు ఆదివారం నాడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులకు ఎప్పటికప్పుడు కౌంటర్ అఫడవిట్లు దాఖలు చేయాలని, కంటెంప్ట్ వరకు తీసుకు రావద్దని తాసీల్దార్లను ఆదేశించారు. ఈ విషయంలో ఆయా రెవెన్యూ డివిజనల్ అధికారులు తగు పర్యవేక్షణ చేయాలని కోరారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మదనపల్లి ఆర్డీఓ మురళి, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, తాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్ళలో సిబ్బంది నిర్లక్ష్యం

**పరుగులు పెడుతున్న మున్సిపాలిటీ అధికారులు**

**రూ.6 కోట్లు ఇంటి పన్నుల లక్ష్యం**

**అశ్రద్ధ చూపుతున్న సచివాలయ సిబ్బంది**

**60 శాతమే పన్నులు వసూళ్ళు**

**లక్ష్యం పూర్తికి 6 రోజులు మాత్రమే గడువు**

బద్వేలు, మార్చి 24

ప్రభాతవార్త :



బద్వేలు మున్సిపాలిటీ కార్యాలయం.

బద్వేలు మున్సిపాలిటీ పన్నుల వసూళ్ళలో లక్ష్యం చేరుందుకు వేగం పెంచింది. మార్చి చివరి నాటికి రూ.6 కోట్లు ఇంటి పన్నుల లక్ష్యం చేరువయ్యేందుకు అధికారులు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వడ్డీ రాయితీ ఇవ్వడంతో ప్రజల నుండి స్పందన వస్తున్నప్పటికీ వసూలు చేయడంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు సమాచారం. కేవలం మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది మాత్రమే పన్నుల వసూళ్ళ కోసం పరుగులు పెడుతుంటే సచివాలయ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వసూళ్ళ విషయంలో అశ్రద్ధగా పని చేస్తున్నట్లు సమాచారం. దీనిపైన మున్సిపల్ కమీషనర్ నిత్యం సచివాలయ సిబ్బందిని హెచ్చరిస్తున్నప్పటికీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది. రూ.6 కోట్లు పన్నుల వసూళ్ళలో రాయితీపోను రూ.5 కోట్లు పైగా వసూలు చేయవలసి ఉండగా ఇప్పటికీ దాదాపు రూ.3 కోట్లు మాత్రమే వసూలైనట్లు తెలుస్తుంది. ఇక వారం రోజులు కూడా గడువు లేనప్పటికీ దాదాపు రూ.2 కోట్లు పన్నులు వసూలు అవుతాయా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. పన్నుల వసూళ్ళలో టార్గెట్ పూర్తి చేస్తే మున్సిపాలిటీకి ఆదాయం పెరగడంతో పాటు ఆర్థిక సంఘం కింద నిధులు కూడా వచ్చే అవకాశం ఉంటుందని, అలసత్వం చూపితే మాత్రం నిధులు కూడా రాని పరిస్థితి ఏర్పడుతుందనే భావన ఏర్పడుతుంది. లక్ష్యం నెరవేర్చడానికి సమయం దగ్గర పడుతున్నా సిబ్బంది నిర్లక్ష్యమే కొట్టొచ్చినట్లు కనపడుతుంది. సచివాలయంలో ఎవరికి వారే అజమాయిషీ చేసుకోవడం వల్ల పన్నుల వసూళ్ళలో అలసత్వం చూపుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. కేవలం నామమాత్రంగా పన్నులు వసూలు చేస్తున్నారు తప్ప, నిబద్ధతతో పనిచేయడం లేదని తెలుస్తుంది. మున్సిపాలిటీలోని అన్ని సచివాలయాలలో కొంత మంది మాత్రమే పనిచేయడం, మిగిలిన వారు నామ మాత్రంగా చేయడంపై అధికారులలో చర్చ సాగుతోంది. అంతేకాకుండా మున్సిపాలిటీ అధికారులు సచివాలయ సిబ్బందిపై కూడా ఆదేశాలు జారీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. పని చేస్తున్నామని చెబుతున్నారే కానీ లక్ష్యం నెరవేర్చడంలో పూర్తి కాకపోవడమే దీనికి వారి పనితీరు నిదర్శనంగా కనపడుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది మాత్రం పరుగులు పెడుతున్నారు. కొద్ది రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువైనప్పటికీ లక్ష్యానికి 6 రోజులు కూడా సమయం లేకపోవడంతో పరుగులు పెట్టడం తప్ప లేదు. 80 శాతం అయినా లక్ష్యం చేరగలమా? అనేది వారిలో సందిగ్ధంగా మారింది. పన్నుల విషయంలో గతం నుండి అధికారులు ఒత్తిడి చేస్తున్నా సిబ్బంది మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు కనపడుతుంది. ఏది ఏమైనా వారం లోపల రూ.2 కోట్లు పైగా ఇంటి పన్నులు, నీటి పన్నులు వసూలు చేయవలసి ఉంది.

## మార్చి 31న నాటికి కల్యాణ వేదిక సహా బ్రహ్మోత్సవాల పనులన్ని పూర్తి చేయాలి

**అధికారులు సమన్వయంతో పని చేసి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలి**

**ఏప్రిల్ 1నుండి కల్యాణ వేదిక ఆవరణంలో రిహార్సల్స్**

**టిటిడి జెఈవోవీరబ్రహ్మం, జెసిసాయికాంత్ వర్మ**





ఒంటిమిట్ట, మార్చి24, ప్రభాతవార్త:

కోదండరాముని బ్రహ్మోత్సవ ఏర్పాట్లు మార్చి 31 నాటికి పూర్తి చేయాలనిటిటిడి జెఈవో వీరబ్రహ్మం ఆదికారులును ఆదేశించారు.శుక్రవారం బ్రహ్మోత్సవాలపై ఒంటిమిట్టలో జెసి సాయికాంత్ వర్మతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పనులు ఆయా ఇన్‌చార్జిలు నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబందించి ఇప్పటికే తయారు చేసుకున్న యాక్షన్‌ప్లాన్‌ను పక్కాగా ఆమలు చేయాలని ఆయన సూచించారు. డిప్యూటేషన్ సిబ్బంది శ్రీ వారి సేవకులు, హెల్ప్‌డెస్క్‌ల ఏర్పటు వసతి, తలంబ్రాలు, తయారి ఆన్నప్రసాదాల పంపిణి, పారిశుద్యం రవాణా ఇంజనీరింగ్ పనుల ప్రగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఏప్రిల్ 5వతేదీన జరిగే కోదండరాముని కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని ఆయన చెప్పారు. టిటిడి విజిలెన్స్ ఆదికారులు స్దానిక పోలీసు ఆధికారులతో సమన్వయం చేసుకోని విఐపిలు, బక్తులకు ఎలాంటిఇబ్బంది లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్యాలరీల్లో ఉండే భక్తులకు అన్న ప్రసాదాలు తాగునీరు స్వామివారి తలంబ్రాలు, పసుపు కుంకుమ ఉండే బ్యాగులు ఒక పద్దతి ప్రకారం ఆందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకించి కల్యాణవేదిక వద్ద విద్యుత పుష్పలంకరణలు, ఎల్ఈడిలు బ్యారికేడ్లు గ్యాలరీల నిర్మాణం విఐపిపిలు భక్తుల ప్రవేశ నిష్కమణ మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్ని విభాగాల ఆధికారులు సిబ్బంది జిల్లా ఆదికార యంత్రాంగంతో సమన్వయం తో పనిచేయాలాన్నరు.జిల్లా జాయింట్ కలెక్టర్‌సాయికాంత్ వర్మ మట్లాడుతూవివిధ విబాగాల మద్య సమన్వయంకోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. దీని వల్ల చిన్నపాటి సమస్యలను ఆప్పటికప్పుడు పరిష్కరించుకునే ఆవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా ఆదికారులు తమ బృందంలోని టిటిడి ఆధి కారులతో నిత్య సమన్వయంతో ఉంటూ వారికి ఆప్పగించిన పనులును పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర పండుగగా జరుపు తున్న కోదండరాముని కల్యాణాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని చెప్పరు. బ్రహ్మోత్సవాలు, స్వామి వారి కల్యాణం ఏర్పట్లుపై రోజు వారి ప్రగతి తెలియజేయాలని ఆదేశించారు.

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై పరిశీలన**

ఏప్రిల్ 5 వతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డి సీతారాముల కల్యాణనికి వచ్చేస్తున్నరు.ఈ పర్యటనకు సంబందించిన ఏర్పాట్లుపై టిటిడి జెఈవో, జిల్లా జాయింట్ కలెక్టర్‌లు పరిశీలించారు. వాహనాల కాన్వాయ్ ఎంతవరకు రావాలి ఆనే ఆంశాలపై పరిశీలన చేశారు. కల్యాణ వేదికపై సియం, విఐపిల సీటింగ్ తదితర ఏర్పాట్లుగురించి క్షేత్ర స్దాయిలో పరిశీల జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు ధర్మాచ ంద్రారెడ్డి, వెంకటరమణ, టిటిడి సీఈవో షణ్ముఖకుమార్, శిక్షణి కలెక్టర్ రాహుల్ మీనా,టిటిడి సిఈ నాగేశ్వరావు, ఎస్‌పి తుషార్,డిఆర్‌డిఏపి, మెప్మాపిడిలు యదుభూషన్‌రెడ్డి, ఆనంద్‌నాయక్, రామె ్మహన్‌రెడ్డి,డిఎస్పీ వెంకటశివారెడ్డి,వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరావు,సమగ్రశిక్షేపిసి ప్రబాకర్‌రెడ్డి,డిపిఓ ప్రబాకర్‌రెడ్డి, జెడ్పి సిఈవోసుదాకర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ మహేశ్వరరెడ్డి జిల్లా టూరిజం ఆదికారి, టిటిడి ఆదికారులుపాల్గోన్నారు.

### అక్రమ గంజాయి రవాణా, విక్రయాలు చేస్తున్న

## 11 మంది అంతర్ జిల్లా ముఠా అరెస్ట్

**- 23.95 కేజీలు గంజాయి 2 బైక్‌లు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**- మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

కడప క్రైం, మార్చి 24, ప్రభాతవార్త:



జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు చేస్తున్న ప్రొద్దుటూరు త్రీటౌన్ పరిధిలో నలుగురు మైదుకూరు అర్బన్ పరిధిలో నలుగురు, అట్లూరు పరిధిలో ఇద్దరు, పులివెందుల పరిధిలో ఒకరిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారే కాకుండా వాటిని చిన్న చిన్న పొట్లాల్లో విక్రయిస్తున్న వ్యక్తులను కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు. గంజాయి దాచి ఉంచినా, కొన్నా, అమ్మినా అక్రమ రవాణా చేసినా, అందుకు సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పదే పదే గంజాయి అక్రమ నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని అన్బురాజన్ హెచ్చరించారు. విద్యా సంస్థల వద్ద, మహిళా పోలీసులతో నిఘా ఉంచామని ప్రజలు గంజాయి విక్రయాలు, వినియోగించే వారి సమాచారం ఉంటే డయల్ 100కు లేదా తన ఫోన్ నెంబరు 9440796900కు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి పర్యవేక్షణలో గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి గంజాయి, మోటారు సైకిళ్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణకుమార్, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజా ప్రభాకర్, మైదుకూరు అర్బన్ సీఐ చలపతి, ప్రొద్దుటూరు త్రీటౌన్ సీఐ నారాయణ యాదవ్, పులివెందుల అర్బన్ సీఐ రాజు, బద్వేలు రూరల్ ఎస్సై చంద్రశేఖర్, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

## పుల్లంపేటలో తెలుగుదేశంపార్టీ ధర్నా

**అరగంట పాటు ట్రాఫిక్‌కు అంతరాయం**

పుల్లంపేట, మార్చి 24 ప్రభాతవార్త




తెలుగుదేశంపార్టీ ధర్నాలో పాల్గొన్న దేశం నాయకుల దృశ్యం

పుల్లంపేట మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు నియోజకవర్గ నాయకులు పాల్గొని దాదాపు అరగంట పాటు కడప – తిరుపతి నేషనల్ హైవేలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారు. అందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గురువారం జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థి గెలవడంతో గురువారం రాత్రి తెలుగుదేశంపార్టీ వర్గీయులు టపాకాయలు పేల్చిన సంఘటనలో జరిగిన ఘర్షణలో తెలుగుదేశం, వైసిపి వర్గీయులకు గాయాలై ఆసుపత్రిపాలయ్యారు. దాంతో స్పందించిన తెలుగుదేశంపార్టీ శుక్రవారం సాయంత్రం ధర్నాకు దిగింది. ఈ ధర్నాలో జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు, రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ్‌నాయుడుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో పుల్లంపేట పోలీసు ఎస్ఐపై నినాదాలు చేస్తూ ఆయనను సస్పెండ్ చేయాలని స్లోగన్స్ ఇవ్వడం జరిగింది. అంతేగాకుండా తమ పార్టీ కార్యకర్తలపై దాడి చేసినవారిని శిక్షించాలని, తమకు న్యాయం చేయాలంటూ ధర్నాలో రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలు, మండలస్థాయి, గ్రామస్థాయికి సంబంధించిన కార్యకర్తలు పాల్గొనడంతో కొంత ఉద్రిక్తత చోటు చేసుకొంది. అయితే పోలీసుశాఖకు చెందిన రాజంపేట డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైల్వేకోడూరు, రాజంపేటకు చెందిన సిఐలు, పెనగలూరు, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరుకు చెందిన ఎస్ఐలు, సిబ్బంది, స్పెషల్ పోలీసులతో పూర్తిస్థాయి బందోబస్తును నిర్వహించి ధర్నాకు దిగినవారితో మంచిగా మాట్లాడుతూ ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ధర్నా జరుగుతుండగానే ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. దాంతో ధర్నాలో పాల్గొన్నవారు కొంతసేపు ధర్నా నిర్వహించి వెళ్లిపోయారు. మొత్తం మీద ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి గెలిచారని టపాసులు పేల్చడంతో జరిగిన చిన్నపాటి ఘర్షణ చిలికి చిలికి గాలివానై పుల్లంపేటలో ధర్నా కార్యక్రమానికి దారి తీసింది. పంచాయతిస్థాయిలో ఘర్షణ పడి జిల్లాస్థాయి నాయకుల వరకు చేరడంతో ధర్నా చేపట్టే పరిస్థితులు కలిగాయి. పుల్లంపేట మండలం నుంచి రైల్వేకోడూరు, చిట్వేలి, రాజంపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చినవారితో పుల్లంపేట బైపాస్‌లో ధర్నా నిర్వహించడం జరిగింది.

## అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు

**పశు సంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ చిన్న అచ్చన్న**



రామాపురం, మార్చి 24ప్రభాతవార్త:

చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు ఘాట్ రోడ్డులోని కోనేటి బండల వద్ద శుక్రవారం చిన్న అచ్చన్న పశు సంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ (58)అనే వ్యక్తి శవమై కనిపించినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప పట్టణంలోని కోటిరెడ్డి సర్కిల్‌లో పశుసంవర్ధశాఖ డిప్యూటి డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఉన్న కంటే చిన్న అచ్చన్న ఈనెల 14న కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తన కుమారుడు క్వింటన్ చక్రవర్తి ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారని శుక్రవారం గువ్వల చెరువు ఘాట్ రోడ్డులో శవమైందని ఎస్ఐ తెలిపారు. మృతుని వద్ద ఉన్న ఆధార్‌కార్డు, డిపార్ట్మెంట్ కార్డు, హెల్త్‌కార్డు తన కుడి చేతికి ఉన్నబంగారు ఉంగరంపై వీణా ముద్ర కలిగిన సమాచారం, ఫోన్ నెంబర్ ఉం డడంతో సమాచారం కొరకు ఫోన్ నెంబర్ చేయగా తన కుమారునికి ఫోన్ వెళ్లిం దని తన తండ్రి సమాచారాన్ని అంతయు ఎస్ఐ కొండారెడ్డికి వివరించారన్నారు. తన కుమారుడు ఈనెల 14వ తేదీన కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో తన తండ్రి కనిపించలేదని ఫిర్యాదు చేసినట్టు బాధ్యుడు తెలిపినట్లు చెప్పారు. కడప వన్ టౌన్ పోలీసులు మిస్సింగ్ కేసు విషయంపై విచారణ చేసు ్తన్నారని శుక్రవారం గువ్వల చెరువు ఘాట్ రోడ్డు బండలు సమీపంలో చిన్న అచ్చన్న శవమై లభ్యం కావడంతో ఈ మృతికి సంబంధించిన సమాచారం కోసం మృతుడు అనుమా నస్పదంతో మృతి చెందాడు. తనంతకు తానే ఆత్మహత్య చేసుకుని ఉంటారా, లేక ప్రమాదవశాత్తుతో మృతి చెందాడా, లేదా ఇతర కారణాల వలన ఏమైనా జరిగిందా అని అన్ని కోణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలానికి లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్, ఏఎస్ఐ శర్మ, పోలీసు సిబ్బందితో చేరుకొని సంఘటన స్తలంలోనే శవ పరీక్ష నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ

## అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టడంతో నిర్లక్ష్యం

**అధికారులపై కౌన్సిలర్ ఆగ్రహం**







ప్రొద్దుటూరు మార్చి 24, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో అను మతులు లేకుండా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టని టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య ధోరణి పై కౌన్సి లర్ వరికూటి ఓబులరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ సభ్యుల ఫిర్యాదు పైనే చర్యలు తీసుకోని అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ రాజీనామాకు సిద్ధపడ్డాడు. శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో అత్యవసర సమావేశం జరిగింది ఈ సమావేశంలో మొత్తం 35 అంశాలను అజెండాలో అధికారులు పొందుపరిచారు ఈ అంశాలను చర్చిస్తున్న సమయంలో 4వ వార్డ్ కౌన్సిలర్ వరికుటి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటికి సంబంధించిన కాంట్రాక్ట్ బిల్లుల సమస్యను లేవనెత్తారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రావడంలేదని పట్టణంలో దీనివల్ల అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉందని అధికారులు చొరవ తీసుకొని ఉన్నత అధికారులతో చర్చించి బిల్లులు త్వరగా అయ్యేటట్లు కృషి చేయాలని తెలిపారు నాలుగవ వార్డులో అక్రమంగా అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని చాలా సార్లు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టని అధికారుల నిర్లక్ష్య ధోరణిని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా అక్రమ కట్టడాలపై కట్ట ప్రకారం నోటీసులు పంపించామని అధికారి తెలపడంతో అసహనానికి గురైన కౌన్సిలర్ ఓబులరెడ్డి కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డాడు. అంతలోనే తోటి కౌన్సిలర్లు ఆయనను వారించి అధికారుల నిర్లక్ష్య ధోరణిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు కమిషనర్ రమణయ్య కల్పించుకొని అక్రమ నిర్మాణాలను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 24 వ వార్డు కౌన్సిలర్ కమల్ భాష మాట్లాడుతూ పాఠశాలలలో స్వీపర్ల సంఖ్య ఎక్కువగా ఉందని అధ్యక్షులు దృష్టికి తీర్చారు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి కల్పించుకుని పాఠశాలలో గదులు ఎక్కువగా ఉన్నందున వారికి ఇచ్చే జీతం చాలడం లేదని ఇదివరకే వారు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు ఒకవేళ ఎక్కడైనా ఎక్కువ ఉన్నారని తన దృష్టికి చేస్తే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి పొందుపరిచిన అంశాలన్నిటిని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు సిఎస్ ఖాజా మొహిద్దీన్ పాతకోట బంగారు మునిరెడ్డి మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్య మున్సిపల్ ఇంజనీర్ సాయి కృష్ణ డిఈ దస్తగిరి టౌన్ ప్లానింగ్ అధికారి రాజారత్నం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలి

**- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పంజమ్ సుకుమార్‌రెడ్డి**

రాయచోటి, మార్చి24, ప్రభాతవార్త:



అర్బికేల ద్వారా రైతులకు కావాల్సిన సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు అందించి జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పంజమ్ సుకుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో జిల్లా స్థాయి వ్యయసాయ సలహా మండలి సమావేశాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పంజమ్ సుకుమార్‌రెడ్డి అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పంజమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్ని కూడా వివిధ శాఖల ద్వారా త్వరిగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జెసీ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఈనెల 30వ తేదీ లోపు గ్రామాల్లోని దెబ్బతిన్న పొలాలను పరిశీలించి, నివేదికలు పంపాలని సూచించారు. ఎక్కడా కూడా పొరపాట్లకు తావు ఇవ ్వద్దని, నిజంగా నష్టపోయినరైతులను గుర్తించి నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ ్వరమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులు దిన్నెపాడు రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించిన భూపేష్‌రెడ్డి

**జమ్మలమడుగు, మార్చి 24, ప్రభాతవార్త:**



పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న, నూగు, మిరప, తెల్ల కుసుమ, కొర్ర, కంది పంట పొలాలను శుద్దపల్లె జంగాలపల్లి, జె.కొట్టాలపల్లె, పాలూరు గ్రామాల రైతులతో కలిసి జమ్మలమడుగు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబా పురం రమణారెడ్డి, భయపురెడ్డి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, భయారెడ్డి, అధిక సంఖ్యలో రైతులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**జమ్మలమడుగు, మార్చి 24, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు వైసీపీ కార్యాలయం అమ్మవారి శాల వీధికి చెందిన ఆర్యవైశ్యులు గుండె ఆదిలక్షుమ్మకు సీఎం సహాయ నిధి నుంచి రూ.4.50లక్షల రూపాయల చెక్కు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, కోఆప్షన్ ఫయాజ్, 18వ వార్డు కౌన్సిలర్ గౌరీనాథ్ రావు పాల్గొన్నారు.

## ఏఆర్ఎస్సై, హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**కడప క్రైం, మార్చి 24, ప్రభాతవార్త:**



జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ఎస్సైగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎక్కల దేవీప్రసాద్ కుటుంబానికి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ రూ.2లక్షలు ఆర్థిక సాయాన్ని, రూ.25వేలు ఫ్లాగ్ ఫండ్ మొత్తాన్ని చెక్కు రూపంలో శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ఎస్సై సతీమణి లెక్కల దేవీ ప్రకాశమ్మకు అందజేశారు. పోలీసు వితరణ నిధి నుంచి ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనారోగ్యంతో మరణించిన హోంగార్డు జి.నందకిశోర్ (హెచ్‌జీ 796) సతీమణి కృష్ణకుమారికి జిల్లా ఎస్పీ అన్బురాజన్ రూ.2లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. హోంగార్డుల సంక్షేమంలో భాగంగా ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఏవో ఎన్.జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నవరత్న పథకాలను వేగవంతం చేయండి

### డిఎల్‌డిఓ లక్ష్మీపతి

**మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త:**



సచివాలయ ఉద్యోగులు నవరత్న పథకాలను వేగవంతం చేయాలని డివిజనల్ డెవలప్‌మెంటు అధికారి లక్ష్మీపతి తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని వేంపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరై ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకుంటే మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాల వేగవంతానికి చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులే ప్రతి పథకానికి కీలకంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఈఓ ఆర్‌డి వెంకటసుబ్బయ్య, గ్రామ సెక్రటరీలు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## వైనాట్ 175 వట్టి కలే

### టిడిపి ఎంపి అభ్యర్థి గంటా నరహరి

**మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త:**



వైనాట్ 175 వట్టి కలేనని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రగల్భాలు మానుకోవాలని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అభ్యర్థి గంటా నరహరి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాలు గెలుస్తానని ప్రకల్భాలు పలుకుతున్న సిఎం జగన్‌కు రెండు రోజుల క్రితం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే బుద్ధి చెప్పాయన్నారు. వైఎస్ఆర్ పార్టీ అరాచకాలతో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులే జగన్‌కు బుద్ధి చెప్పారన్నారు. పట్టభద్రుల ఓటర్లు తమ ఓట్లు కాదని చెప్పుకునే వైకాపా నాయకులకు తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో వారి ఎమ్మెల్యేలే ఓటు వేయడాన్ని ఏ విధంగా జీర్ణించుకుంటారో చెప్పాలని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం తప్పా మరి చేతగాని వారు అధికార పార్టీలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర ప్రభంజనంలా సాగుతోందన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయంపై సంబరాలు

**మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త:**



రాష్ట్ర శాసనసభ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అనురాధ విజయంపై శుక్రవారం టిడిపి నాయకులు బాణసంచా పేల్చి సంబరాలు చేశారు. ఎన్‌టిఆర్ సర్కిల్‌లో టిడిపి పట్టణ అధ్యక్షుల భవానిప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆ పార్టీ పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే విజయానికి దిక్సూచి అన్నారు. వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నీలకంఠ, ఆంజినేయులు, నాయకులు దాదూఖాన్, నిస్సార్‌అహ్మద్, విజయమ్మ, రాధా, ప్రభాకర్, పులి మహాలక్ష్మి, చంద్రశేఖర్‌నాయుడు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు అభివృద్ధికి సహకరించండి

**మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త:**



టమోటా వ్యాపార లావాదేవీలకు రాష్ట్రంలోనే పేరుపొందిన మదనపల్లె మార్కెట్‌యార్డు అభివృద్ధికి సహకరించాలని డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి కోరారు. శుక్రవారం అమరావతిలో ఎమ్మెల్యే నవాజ్‌బాషాతో కలసి ఆయన ఇన్‌చార్జ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌యార్డు పక్కన షాపురూములు నిర్మాణానికి నిధులు, అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్‌ఛైర్మెన్ వెంకటరమణ పాల్గొన్నారు.

## క్షయ వ్యాదిపై ఆవగాహన ర్యాలీ

**ఒంటిమిట్టమార్చి24ప్రబాతవార్త:**

క్షయవ్యాది పై ఆవగాహన ర్యాలీని శుక్రవారంఒంటిమిట్ట పురవీదుల్లో నిర్వహిం చారు. ఈ ర్యాలీ మండల వైద్యాదికారి హిమశ్వేతా ఆద్యర్యంలో నిర్వహించారు. క్షయ వ్యాది పై ప్రతి ఒక్కరూ ఆవగాహన కలిగి వుండాలి, ఈ వ్యాది సోకిన వారు జాగ్రత్తగా వుండాలన్నారు. కార్యక్రమంలో ఆదికారులు నాగరాజు, మహ బూబ్‌బాషా, ఆశావర్కర్లు సిబ్బంది పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వంటమాస్టర్ మృతి

### ఇద్దరికి తీవ్రగాయాలు



**మదనపల్లెక్రైం, మార్చి 24 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో వంట మాస్టర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం మదనపల్లెలో చోటు చేసుకొంది. ప్రమాదంలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. సత్యసాయిజిల్లా తనకల్లు మండలం ముండ్లవారిపల్లెకు చెందిన వెంకటరమణ, సునందమ్మ దంపతుల కుమారుడు కె.వెంకటేష్(35)మదనపల్లెలోని ఓ స్వీట్ స్టాల్‌లో వంటమాస్టర్‌గా పనిచేసేవాడు. పుంగనూరులోని ఓ శుభకార్యానికి వంట చేయడానికి కాంట్రాక్ట్ కుదుర్చు కొన్నాడు. పట్టణంలోని రంగారెడ్డివీధికి చెందిన చంద్రకళ అలియాస్ రాధమ్మ (40)తో కలసి చంద్రాకాలనీకి చెందిన సురేష్(27) ఆటోలో పుంగనూరుకు బయలుదేరారు. పట్టణ శివారులోని వైజంక్షన్‌లో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో వెంకటేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు రాధమ్మ, సురేష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చేకిత్సలు చేస్తున్నారు. సమాచారం అందుకొన్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. కుమారుని మరణవార్త తెలుసుకొన్న వెంకటరమణ, సునందమ్మ జిల్లా ఆసుపత్రికి చేరుకొని బోరున విలపించారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

### కారుతో సహా రూ.2లక్షలు మద్యం స్వాధీనం

**మదనపల్లెక్రైం, మార్చి 24 ప్రభాతవార్త:**



అక్రమంగా కర్నాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ, ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలిలావున్నాయి. కర్నాటక రాష్ట్రం కోలార్‌జిల్లా శ్రీనివాస పురం సమీపంలో గుంటిపల్లెకు చెందిన సుబ్బానాయక్ కుమారుడు రాము(25) ఆటోలో కర్నాటక మద్యాన్ని తరలిస్తూ మదనపల్లెకు బయలుదేరాడు. పట్టణ శివారుల్లో పోలీసులు వాహన తనీఖీలు చేస్తుండగా ఆటోలో మద్యం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆటోలో ఉన్న 816 టెట్రా ప్యాకెట్లు, ఆటోను స్వాదీనం చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆరుగురు పేకాట రాయుళ్ళు అరెస్టు

**మదనపల్లెక్రైం, మార్చి 24 ప్రభాతవార్త:**

ఆరుగురు పేకాట రాయుళ్ళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఒకటవ పట్టణ ఎస్ఐ హరిహరప్రసాద్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు మదనపల్లె పట్టణం రాజానగర్ సమీపంలోని బహిరంగ ప్రదేశంలో ఆరుమంది పేకాట ఆడుతున్నట్లు రహస్య సమాచారం రావడంతో ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుమందిని అదుపులోకి తీసుకొని వారినుంచి రూ.3940స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## క్షయ మహమ్మారిని తరిమికొడదాం

**మదనపల్లెక్రైం, మార్చి 24 ప్రభాతవార్త:**



క్షయ మహమ్మారిని తరిమికొడుదామంటూ ఐఎంఏ సభ్యులు దేశాయ్ తిప్పారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ వెస్లిలు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మదనపల్లెలో రన్‌ఫర్ టీబీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇందులో భాగంగా స్థానిక ఆర్టీసి బస్టాండు సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ తిప్పారెడ్డి రన్‌ఫర్ ర్యాలీని ప్రారంభించారు. కాగా ఈ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ నుంచి ప్రారంభమై సిటిఎం రోడ్డు మీదుగా ఎంఎల్ఎల్ ఆసుపత్రి వద్దకు చేరుకొంది. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ క్షయ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరి కృషి ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ డైరెక్టర్ వెస్లి మాట్లాడుతూ ఏటా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రన్‌ఫర్ టీబి అవగాహన ర్యాలీ నిర్వహి స్తున్నామన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో క్షయ బాధితులకు పౌష్టికాహారం కిట్లును పంపిణీ చేశారు. కాగా వైద్యసిబ్బంది నర్సింగ్ కళాశాల విద్యార్థులు ర్యాలీలో భాగంగా నృత్యాలు చేసి క్షయపై అవగాహన కల్పించారు. ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ మహతి కాలేజ్ ఆఫ్ పార్మసి సిబ్బంది, విద్యార్థులు సంయుక్తంగా రన్‌ఫర్ టీబి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు పాల్ రవి కుమార్, రిచర్డ్ వెస్లి, షీలావెస్లి, కత్రినామొల్లర్ విద్యార్తినులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన టెన్త్ ప్రశ్నాపత్రాలు

**రామసముద్రం, మార్చి 24 ప్రభాతవార్త :**



పదవ తరగతి ప్రశ్నాపత్రాలు రామసముద్రం పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. ఈ పరీక్షలు ఏప్రిల్ 3నుంచి 18వ తేది వరకు టెన్త్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ హేమలత తెలిపారు. మండలంలో మొత్తం 493మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఏమి మోడల్ స్కూల్ 243మంది, రామ సముద్రం జడ్పిహైస్కూల్‌లో 250మంది పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో సీట్లు భర్తీ

**రామసముద్రం, మార్చి 24 ప్రభాతవార్త :**



రామసముద్రం మండలంలోని ఊలపాడు పంచాయితీ దిన్నిపల్లె గ్రామం వద్ద కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యంలో మిగిలిన సీట్లు భర్తీ చేయ నున్నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి 6వ తరగతి,9వ తరగతి, ఇంటర్‌మీడి యట్ మొదటిసంవత్స రంలో మిగిలిన సీట్లుభర్తీకి ఆన్‌లైన్ ప్రకియ ద్వారా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారు ఈనెల 27 నుంచి ఏప్రిల్ 20లోపు ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. అవసరమైన వారు 9398671581, 9390751169 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రానున్నది చంద్రబాబు ప్రభుత్వమే

### టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి

**ఒంటిమిట్ట మార్చి24 ప్రభాతవార్త:**



రానున్నది నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీని వాసులరెడ్డి తెలిపారు. శుక్రవారం స్దానిక హరితా హోటల్‌లో ఆయన మాట్లాడుతూ వైకాపాపార్టీ సోంత ఎమ్మెల్యేల లోనే ఆసంతృప్తి వుందని తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యేల కోటాలో టిడిపి అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలువడమే నిదర్శనం ఆన్నారు.ప్రజలలో ప్రభుత్వం పై తీవ్రమైన వ్యతిరేఖత వుందన్నారు. ఈ వ్యతిరేఖతతో ప్రభుత్వం కోట్టుకు పోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలోఆభివృద్ధి ఆన్నదికనుచూపు మేరలో కనిపిం చడం లేదాన్నరు. పార్టీ కోసం పని చేసే ప్రతి నాయకునికి రాబోయె రోజుల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలకు ఆండగాఉంటుందని సమస్యలు ఉంటే తనకు తెలియజేస్తేతాను తప్పక పరిష్కారం కోసం కృషి చేస్తాని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత కార్మికులు కార్పెరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకట నరసయ్య, మండల నాయకులు హరినాద్‌రెడ్డి, శివారెడ్డి, పసుపులేటి వెంకట రమణ, చాంద్‌బాషా, మదుసూదన్, శ్రీనివాసులు పాల్గోన్నారు.

## వేలం పాట నిధులతో మరింత అభివృద్ధి చేయాలి

### డిఎల్‌పిఓ జయకుమారి

**కలికిరి, మార్చి 24 ప్రభాతవార్త :**



పంచాయితీల్లో వేలంపాటల్లో వచ్చే నిధులతో పంచాయితీలను మరింత అభివృద్ధి చేయాలని డివిజన్ డిఎల్‌పిఓ జయకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలికిరి పంచాయితీ కార్యాలయం ఆవరణంలో వేలంపాటలు ఎంపిడిఓ గంగయ్య పర్యవేక్షణలో జరిగాయి. కార్యక్రమానికి డిఎల్‌పిఓ హాజరయ్యారు. వేలం పాటల్లో పంచాయితీకి రూ.20లక్షలు ఆదాయం వచ్చినట్లు ఎంపిడిఓ పేర్కొ న్నారు. ఈ వేలం పాటల్లో కలికిరి పంచాయితీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్‌రెడ్డి, పంచాయతీ ఈఓఉదయ్‌కుమార్, వేలంపాటదారులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ

**కలికిరి, మార్చి 24 ప్రభాతవార్త :**



మండలంలోని గడి పంచాయితీలో శుక్రవారం వైసిపి సీనియర్ నాయకులు జుబేరఅహమ్మద్ తనయుడు వైసిపి మైనార్టీ యువనేత ఎస్.జునిద్ జామియా మసీదు ముతవల్లి ఆధ్వర్యంలో రంజాన్ తోఫాను ముస్లిం కుటుంబాలకు రంజాన తోఫా పంపిణీ చేశారు. తమ సొంత నిధులు రూ.2లక్షలతో 400రంజాన్ తోఫా బ్యాగులను ముస్లింలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జునిద్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతి ఏడాది సేవా దృక్పదంతో తనవంతు పేదలకు సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ రంజాన్ తోఫాను పంపిణీ చేసినట్లు జునిద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ యువనాయకులు ముభారక్, నూరు, షిరాజ్, ఇషిటర్‌లు పాల్గొన్నారు.

## ఉపాధి అధికారుల నిర్లక్ష్యం

### రైతుకు అందని ఉపాధి బిల్లులు

**కలికిరి, మార్చి 24 ప్రభాతవార్త :**

మండలంలోని మేడికుర్తి పంచాయితీ సన్యాసివారిపల్లె గ్రామంలో రైతు చంద్రశేఖర్‌కు ఉపాధి అధికారుల నిర్లక్ష్యంతో మామిడిమొక్కల బిల్లులు తమకు అందలేదని చంద్రశేఖర్ తనయుడు గణేష్ ఎంపిడిఓ గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. 2020-21లో ఉపాధి పథకంలో ఒక ఎకరాపొలంలో మామిడి మొక్కలు నాటడం జరిగిందని అప్పుడు మొదటిలో ఉపాధి బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. ఆ తరువాత టెక్నికల్ అసిస్టెంటు, ఫీల్డ్ అసిస్టెంట్‌ల నిర్లక్ష్యంతో తమకు ఇంతవరకు మామిడిమొక్కలు బిల్లులు చెల్లించలేదన్నారు. ఈవిషయంపై స్పందనలో ఫిర్యాదు చేశామని తమ సమస్యలు పరిష్కరించకనే స్పందనాలో కూడా తమ సమస్యనుపరిష్కరించినట్లు అధికారులు చూపుతున్నా రని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు బిల్లులు చెల్లించాలని టెక్నికల్ అస్టింట్ ఫీల్డ్ అసిస్టెంట్లకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎంపిడిఓ స్పందిస్తూ విచారించి తమకు బిల్లులు అందించేవిధంగా చర్యలు తీసుకొంటానని రైతుకు ఎంపిడిఓ చెప్పడం జరిగింది.

## భూముల సమగ్ర నివేదికలకే డ్రోన్‌తో సర్వే

**కలికిరి, మార్చి 24 ప్రభాతవార్త:**

మండలంలోని గ్రామాలలో భూములకు సంబంధించిన సమగ్ర నివేధికలు తయారు చేసేందుకే ప్రభుత్వం డోన్‌తో భూముల సర్వే నిర్వహిస్తున్నట్లు మర్రికుంటపల్లె పంచాయితీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పేర్కొన్నారు. గురువారం మర్రికుంటపల్లె పంచాయితీలో డోన్‌తో భూముల సర్వే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈసందర్భంగా తహశీల్దార్ భాగ్యలత మాట్లాడుతూ డోన్ సర్వేలో భూముల ఛాయ చిత్రాలను చిత్రీకరించి సర్వేఆఫ్ ఇండియా వారు ఆర్థోరెక్టిఫైడ్ రాడర్ చిత్రాలను తయారు చేసిన సదరు చిత్రాలను ఉపయోగించి భూముల నందు రీ సర్వే ప్రక్రియను సర్వే బృందాలు సజావుగా పూర్తి చేయడం సులభతరం అవుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డి, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

## సోలార్ ఆపరేటింగ్ కలుపు నివారణ మిషన్

**కురబలకోట, మార్చి 24 ప్రభాతవార్త :**



మిట్స్ కళాశాలకు చెందిన మెకానికల్ విభాగం విద్యార్థులు సోలార్ ఆపరేటింగ్ కలుపునివారణ మిషన్‌ను రూపొందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. మెకానికల్ విభాగానికి చెందిన విద్యార్థులు మణికంఠ, చిన్నారావు సౌరశక్తిచే నడిచే కొద్దిస్తాయిలో మట్టిని కూడా గొర్రుకుంటకను ఉపయోగించే విదంగా దీనిని రూపొందించారని తెలిపారు. ఎక్కువుగా టమోటా, పత్తి, మిరప పంటల్లో కలుపునివారణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రెండు చెక్రాలతో నడిచే విధంగా దీన్ని విద్యార్థులు తయారు చేశారని తెలిపారు. రైతులకు అతితక్కువ ఉన్న పరికరా లను తయారు చేసి ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. మెకానికల్ విభాగాదిపతి ముప్పాలక్ష్మణరావు ఆధ్వర్యంలో దీనిని ఆ విద్యార్థులు తయారు చేసినట్లు తెలిపారు. ఈ విద్యార్థులను కరస్పాండెంట్, ఈడి, ప్రిన్సిపాల్, డీన్‌లు అభినందించారు.

## సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం


**కేవి.పల్లె, మార్చి 24 ప్రభాతవార్తః**



ప్రభుత్వ సంక్షేమ పథకాలను వలంటీర్లు ప్రజలకు అందజేయాలని ఎంపీడీఓ మహమ్మద్ ఖదీర్ అన్నారు. శుక్రవారం గర్నిమిట్ట గ్రామసచివాలయం లో వలంటీర్ల, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఎగ్జిట్ సర్వే ఆయుష్మాన్ భారత్ సర్వేలను పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. సర్వేలో ప్రజల నుంచి ఏవైనా సమస్యలు వస్తే వలంటీర్లు వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా అర్హులైన వారందరికి ఉపాధి కల్పించాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో వంద శాతం పూర్తిచేయాల న్నారు. కార్య క్రమంలో కార్య దర్శి సిగ్మతుల్లా, సచివాలయ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

## వారపు సంత వేలం పాటద్వారా ఆదాయం

**కేవి.పల్లె, మార్చి 24 ప్రభాతవార్తః**



మండలంలోని ఎం.వి.పల్లె పంచాయతీ వారపు సంత ద్వారా పంచా యతీకి ఆదాయం వచ్చినట్లు ఈఓపీఆర్డీ లతీఫ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం ఎం.వి.పల్లె పంచాయతీ కార్యాలయంలో సర్పంచి రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారపు సంత వేలం పాట నిర్వహించారు. వేలం పాట ద్వారా గు oడ్రేవారిపల్లెకు చెందిన ఖాసీం సాహెబ్ రూ.ల.1.54లక్షలు పాటపాడి గెలుపొందారు కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**కేవి.పల్లె, మార్చి 24 ప్రభాతవార్తః**



ప్రపంచ క్షయవ్యాధి దినోత్స వం సందర్భంగా కేవి.పల్లె మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యామల ఆధ్వర్యంలో వైద్యురాలు రేష్మా ఆరోగ్య సిబ్బందితో కలిసి క్షయ వ్యాధిని అంతం చేసేందుకు కషిచేస్తున్నామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధి మైకో బ్యాక్టీరియా వలన, గాలి ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని తెలియజేశారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి గళ్లలో రక్తం పడడం వ్యాధి లక్షణాలని ఇవి ఉన్నవారు వెంటనే ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. గర్నిమిట్ట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మీ, రమాదేవి, ఆరోగ్య విస్తరణాధికారి కష్ణమ్మ పురుషోత్తం ఆరోగ్య, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై తీర్పు రాజకీయ కుట్ర

**ఒంటిమిట్టమార్చి24ప్రబాతవార్త:**




రాహుల్‌గాంధీ పై సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును యావత్ బారత దేశప్రజా నికం తీవ్రంగా ఖండిస్తున్నదని రాజంపేట కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సోమిశెట్టి మనోహర్‌బాబు పేర్కోన్నారు.శుక్రవారం ఆయన మట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపైకేంద్ర ప్రభుత్వం తప్పుడు పరువు నష్టం కేసు బనాయించి రెండు సంవత్సరాలు జైలు శిక్ష విదించడం విడ్డూరంగా ఉందాన్నరు. మెదీని విమర్శించినందుకు జైలుకు వెళ్ళాలంటే మళ్లి విమర్శించడానికి దేశంలో ఉన్న కోట్లాది మంది కాం గ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నరని తెలిపారు. క్షమాపణలు చెప్పి పారిపోవడానికి సావర్కర్ వారసుల కాదని ఈ దేశానికి స్వతంత్రం తెచ్చిన కాంగ్రెస్ వారసుల ఆనే విషయం గుర్తు పెట్టుకోవాలని ఆన్నారు. రాహుల్‌గాంది ఇలాంటి తప్పుడు కేసులకు భయపడరని వారికి లక్ష లాది మంది కార్యకర్తలు ఆండాగా వారికి మద్దుతు తెలుపుతున్నరని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ ఆద్యక్షుడు వేణు గోపాల్‌రెడ్డి పాల్గోన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**బద్వేలు అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మాదన విజయకుమార్ పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సభలో 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికబద్ధంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకునే విధంగా వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని, అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుంటూ పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ విద్యా సామాగ్రిని అందజేస్తూ విద్యార్థులకు స్ఫూర్తి నింపుతుండడం పట్ల వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య అభినందించారు.

## వీఎస్ఎన్ సిద్ధార్థ స్కూల్ 25వ వార్షికోత్సవం

**పీలేరు, మార్చి 24 ప్రభాతవార్తః**



స్తానిక తిరుపతిరోడ్డు మార్గంలోని వ్యవస్థాపకులు శ్రీవడ్లమూడి శ్రీనివాసులు నాయుడు స్థాపించిన వీఎస్ఎన్ సిద్దార్థ హైస్కూల్ అంచలంచెలుగా ఎదిగి 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని 26 సంవత్సరంలోకి ఘనవిజయంతో ముందుకెళుతున్న విద్యాసంస్థ వీఎస్ఎన్ విద్యాసంస్థగా గుర్తింపు ఉంది. పదవ తరగతి వీడ్కోలు సమావేశం సందర్బంగా ముఖ్యఅతిధిగా హాజరైన వేంపల్లె అబ్దుల్‌ఖాదర్ మరియు మురళీధర్‌రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పాఠ్యాంశాన్ని పూర్తిగా అర్థం చేసుకుని చదవి మంచి ఫలి తాలు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. విద్యతో పాటు మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయుల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలనా న్నరు. అనంతరం వీఎస్ఎస్‌సంస్థ అదినేత్రి మాధవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంను సాధించాలనే పట్టుదలతో కషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి సమగ్రంగా చదివి అర్థం చేసుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్తులు, విద్యార్తుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి రహిత దేశంగా తీర్చిదిద్దుతాం

**వాల్మీకిపురం, మార్చి 24 ప్రభాతవార్తః**



క్షయ వ్యాధి రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని స్థానిక వైద్య విధాన పరిషత్తు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఫైరోజా బేగం అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈసదస్సును ఉద్దేశించి టీబీ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ మన దేశంలో ప్రతి ఏటా 28 లక్షల మంది క్షయవ్యాధి బారిన పడుతున్నారని దీంతో సరైన వైద్యం అందుకోలేని 3లక్షల మంది చనిపోతున్నారన్నారు. ఈ వ్యాధికి చికిత్స, మందులు ఉచితంగానే ప్రభుత్వం అందిస్తుందన్నారు. రోగు లకు ఉచితంగా పౌష్టికాహార కిట్లను పంపిణీ చశారు. వైద్యసిబ్బందిచే పట్టణంలో ర్యాలీ స్థానిక గాంధీ సర్కిల్లో మానవహారం నిర్వహించి క్షయవ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

## వేసవిలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

**వాల్మీకిపురం,మార్చి 24 ప్రభాతవార్తః**



రానున్న వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకుని మండల స్థాయి అధికారులంతా అ ప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానిక ఎంపీడీఓ షబ్బీర్ అమ్మద్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమా వేశ భవనంలో వేసవికాలం దష్ట్యా రానున్న ఎండ వేడిమి, వడగాలు ్ఎలు, వడదెబ్బల నివారణ అంశాలకు సంబంధిం ఏవిధంగా ఈ ఉపశమన చర్యలు చేపట్టాలి, ప్రజలు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల స్థాయి అధికారులకు అవగామన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎండ వేడిమి, వడదెబ్బలకు ప్రజలు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి గోడ పత్రికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మండలం లోని ఐసీడీఎస్, వైద్య గహ నిర్మాణ శాఖ, ఉపాధి హామీ, రెవెన్యూ, వెలుగు ,సబ్‌రిజిస్టర్, పోలీసుశాఖ, విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు గ్రామస్థాయిలో ఎప్పటికప్పుడు వేసవికాలం ముగిసేంతవరకు సంబంధిత తహశీల్దారు, ఎంపీడీఓ కార్యాలయాలకు నిత్యం నివేదిక అందివ్వాలని సూచిం చారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు

**పెండ్లిమర్రి, మార్చి 24, ప్రభాతవార్త:**



సబ్ జూనియర్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నందిమండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.సాయికిరణ్, ఎస్.ఆదిశేషారెడ్డిలు ఎంపికయ్యారు. ఈ పోటీలు ఈనెల 27వ తేదీ నుంచి 31 వరకు అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరుగనున్నట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ లక్ష్మణ్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ఎంపికకు విశేష కృషి చేసిన పీడీ రాజశేఖర్‌ను ప్రధానోపాధ్యా యురాలు కళావతి అభినందించారు. క్రీడాకారులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అబభినందించి మంచిగా ఆడాలని ప్రోత్సహించారు.

## 27న పంచాయతీ వేలం పాటలు

**దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త:**

ఈనెల 27వ తేదీ సోమవారం దువ్వూరు గ్రామ పంచాయతీకి చెందిన దినసరి, మార్కెట్ అలాగే కామనూరు రోడ్డులో ఉన్న 3 కాంప్లెక్సు భవనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చెండ్రాయుడు, కార్యదర్శి వీరారెడ్డిలు తెలిపారు. ఈ వవేలం పాట ఏప్రిల్ 1 నుంచి ఏడాది పాటు ఉంటుందని, బస్టాండు రుసుములు వసూలు చేసుకోవడం కోసం, అద్దె రూముల వేలం పాట జరుగుతుందన్నారు. పాటలో పాల్గొనే వారు డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలం పాట పూర్తయిన వెంటనే మొత్తం రసీదులు పొందాలన్నారు.

# వేసవి తాపానికి ముందస్తు చర్యలు : ఎంపిడిఒ

పెద్దమండ్యం మార్చి 24 ప్రభాతవార్త



ఏప్రిల్ మాసంలో ఎండలు విపరీతంగా కాసి వడదెబ్బకు చాలా మంది చనిపోతారని శాస్త్రాలు చెపుతున్నాయని పంచాంగంలో వెళ్ళడించడం జరిగిందన్నారు. ఎంపిడివో శ్రీధర్‌రావ్ తెలిపారు. శుక్రవారం మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రతి పంచాయతి పరిధిలో వేసవి నుండి విముక్తికి ముందస్తుగా ప్రభుత్వం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని వడదెబ్బలు తగలకుండా ఎఎన్‌ఎంలు, అధికారులు, వాలంటీర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రధాన కూడల్లలో చల్లనీటిని త్రాగేందుకు వెసులుబాటు కలిగించి ప్రయా ణీ కులకు,పాదచారులకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు, అందుకు కావల్సి న అన్నివసతులను ప్రభుత్వం కల్పిస్తుందని విధినిర్వహణలో ముందుండాలని కోరారు. వారికి వోఆర్‌ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎఈ హరి, ఎపిఎం మురళి, డిటివెంకటేష్, కార్యదర్శి జగన్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే లక్ష్యం

సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు మార్చి 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక కష్టాలతో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించలేకపోతున్నారని అలాంటి వారికి ప్రోత్సాహం అందించడమే తన లక్ష్యమని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా పేద విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్ విద్యను అందించాలన్న ఆశయంతో ఈ విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి ఫలితాలలో 90శాతం పైన మార్కులు సాధించిన పేద విద్యార్థులకు జూనియర్ సీనియర్ ఇంటర్మీడియట్ విద్యకు అయ్యే ఖర్చు ను 10 మంది విద్యార్థులకు తానే భరిస్తానని వారికి అవసరమైన లాంగ్ నోటు పుస్తకాలు అందిస్తానని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన అనంతరం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న మొదటి పదిమంది విద్యార్థు లకు వారికి మాత్రమే ఈ అవకాశం కల్పిస్తామన్నారు. సెల్ నెంబర్ 98 49 76 45 79కు సంప్రదించగలరు. కార్యక్రమంలో ఎంవి శ్రీనివాసులు, శ్రీనివాసులు యాదవ్, వీరయ్య, ఆర్ నాగ ప్రసాద్, యేసు నాథరెడ్డి, శేషాద్రి, గంగాధర్ యాదవ్, రవిప్రసాద్ రెడ్డి, సంజీవరెడ్డి, శేషు నాయుడు, షరీఫ్ పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

ముద్దనూరు మార్చి 24, ప్రభాతవార్త



ముద్దనూరు పట్టణంలోని కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో, ముద్దనూరు మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో, ముద్దనూరు పట్టణంలోని కెనరా బ్యాంకు వద్ద చలివేంద్రాన్ని ఏర్పా టు చేయడం జరిగింది. ముద్దనూరు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, ముద్ద నూరు కెనరా బ్యాంక్ మేనేజర్ కృష్ణారెడ్డి, ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ముద్దనూరు వెలుగు ఇన్చార్జి ఏపిఎం ఇబ్రహీం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్య క్రమంలో బ్యాంకు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 24, ప్రభాతవార్త:



విద్యార్థి దశ నుంచి బాగా కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ పేర్కొన్నారు. శుక్రవారం మోడల్ స్కూల్లో విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల విధానం గురించి పరీక్షలు ఎలా ఎదుర్కొనాలి మంచి మార్కులు సాధించే విధానం పైన విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. పల్సర్ బైకు ఎక్కిరాను అనే పాటతో బాలికలు ఉత్సాహంగా నృత్యం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమ్రుద్వేగం, మురళీ నాయక్, భారతి, శ్రీనివాసులు, ప్రసాద్, అరుణ్, కుమారి, శ్రీకళ, సుధీర్, కుమార్, సోమ శేఖర్ నాయక్, రసూల్, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

# రైట్ టు ఎడ్యుకేషన్‌పై మీడియా సమావేశం

కడప ఎడ్యుకేషన్, మార్చి 24, ప్రభాతవార్త:

విద్యా హక్కు చట్టంపై అవగాహన కల్పించడం అందరి బాధ్యత అని డీఈవో ఎద్దుల రాఘవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలు సామాజికంగా వెనకబడిన కుటుంబాలకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించే దిశగా రైట్ టు ఎడ్యుకేషన్ సెక్షన్ 12 ఐసీ అందుబాటులో ఉన్న ప్రజలకు దీనిపై అవగాహన లేకపోవడంతో సద్వినియోగపరచుకోలేకపోతున్నారని విద్యా హక్కు చట్టం వివరాలను ప్రజలందరికీ చేరే విధంగా మీడియా పాత్ర పోషించాలని దీనిపై శనివారం 25వ తేదీ ఉదయం 8.30 గంటలకు డీఈవో కార్యాలయం నందు ప్రెస్‌మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు

జమ్మలమడుగు, మార్చి 24, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో రంజాన్ ఉపవాస దీక్షలు పాటించి ముస్లిం సోదరులకు చిన్నారులకు, పెద్దలకు జామియా మసీదు పీఠాధిపతుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఉపవాస దీక్ష నిర్మించేందుకు ఇఫ్తార్ విందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మసీదు కమిటీ నిర్వా హకులు చికెన్ బిర్యానీ, పండ్లు, పండ్ల రసాలు, లస్సీ, ఖర్జూర పండ్లు తదితర వాటిని ఇఫ్తార్‌లో అందించారు.

# 26న ఉచిత మెగా కంటి శిబిరం

వేంపల్లె, మార్చి 24, ప్రభాతవార్త :

వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఈనెల 26వ తేదీ ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిఎడ్డి, అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ తెలిపారు. కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి, పులివెందుల సురక్ష ఐ కేర్ సిబ్బందిచే ఆదివారం ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2.00గంటల వరకు ఉచిత మెగా కంటి వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కంటి పరీక్షలకు గాను ఆరోగ్యశ్రీ, ఆధార్, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ఈహెచ్‌ఎస్ కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు. ఈ శిబిరంలో అన్ని వయసుల వారికి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు.

# వాలంటీర్ల పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానం

మదనపల్లె, మార్చి 24 ప్రభాతవార్త :

పట్టణంలో ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ప్రమీళ ఓ ప్రకటనలో తెలిపారు. 7 వార్డు వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. నిమ్మనపల్లెరోడ్డులో 1, సొసైటి కాలనీ 2లో ఒకటి, ప్రశాంతనగర్‌లో 1, కురవంకలో 1, చౌడేశ్వరీనగర్‌లో 1, నీరుగట్టువారిపల్లెలో 1, రామిరెడ్డిలేవుట్‌లో 1 వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 10వ తరగతి పాసై స్థానిక నివాసులై ఉండి 18ఏళ్ళు నిండిన వారు అర్హులు అవుతారన్నారు. ఏప్రిల్ 1లోపు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు మున్సిపల్‌కార్యాలయాన్ని సంప్రదించలన్నారు.

# భాకరాపేటలో చలివేంద్రం ఏర్పాటు

– మార్కెట్ కమిటీ ఛైర్మన్ దీపం లక్ష్మీదేవి

సిద్దవటం, మార్చి 24, ప్రభాతవార్త:



సిద్దవటం మండలం భాకరాపేట మూడు రోడ్ల కూడలి వద్ద గల వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రం వద్ద తాగునీటి చలివేంద్రాన్ని మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ దీపం లక్ష్మీదేవి, ఎంపీడీవో ఫణి రాజకుమారి సిద్దవటం మార్కెట్ కమిటీ కార్యదర్శి సుజాతతో కలిసి ప్రారంభించారు. ఈ వేసవి కాలంలో రైతులు మరియు ప్రయాణికుల దాహార్తిని తీర్చుటకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు అనంతరం ఎంపీ డీవో ఫణిరాజ కుమారి మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాల వద్ద దాహార్తిని తీర్చుకొని వేసవి మరియు వడగాల్పుల నుంచి కొంచెం ఉపశమనం పొందాలని ఆమె కోరారు. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వారిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో వైకాపా ప్రధాన కార్యదర్శి కె.వి. సుబ్బయ్య, డైరెక్టర్ మురళీమోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది సుబ్బయ్య, రామ్మూర్తి, నరసింహ, తిరుపతయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో తెదేపా జెండా ఎగురింది

– తెదేపా ఇన్‌ఛార్జి జి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 24, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపాకి ప్రొద్దుటూరు నుంచి వైసీపీకన్నా ఎక్కువ వచ్చాయని తెదేపా ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రొద్దు టూరులో తెదేపా గెలవదని వారి జెండాను రెపరెపలాడించనని చెప్పిన రాచమల్లుకు ఈ ఉమెన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ కన్నా ఎక్కువ ఓట్లు తెదేపా ఎగుర వేసిందన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డిపై వారి చిన్నాన్న హత్య కేసు నిరూపణ అయితే నేనే కాదు.. జిల్లాలో అందరం కలిసి రాజీనామా చేస్తామని ప్రకటించిన రాచమల్లు ఇప్పుడు రాజీనామాకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఎప్పు డు అరెస్టు చేస్తారో అన్న భయంతో అవినాష్ కోర్టుకు వెళ్లి అరెస్టు కాకుండా చేసుకోవడంలోనే ఆయన తప్పు బయట పడుతోందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి ఇప్పుడు లేదని ప్రశ్నిస్తే అరెస్టు చేయడం ఒక కార్యక్రమంగా పెట్టుకోవడం ప్రజలను భయాందోళన గురి చేస్తున్నారన్నారు. ఇప్పటి కైనా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే విజ్ఞతతో మాట్లాడి ప్రజల ప్రేమను గెలుచుకోవాలన్నారు.

# విద్యా సంస్థలు భద్రతా ప్రమాణాలు పాటించాలి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త



అన్ని విద్యా సంస్థల్లో యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలను తూచా తప్పక పాటిస్తూ విఫత్కర పరిస్థితుల్లో ఎన్.డి.ఆర్.ఎఫ్. టీమ్ అందించే సహాయక చర్యలపై అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ ఏ.ఎస్. నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశాల మేరకు ఎస్.డి.ఆర్.ఎఫ్. 10వ బెటాలియన్ అసి స్టెండ్ కమాండెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొద్దుటూరు ఎస్.కె.ఎస్.సి. కళాశాల ప్రాంగణంలో స్కూల్ సేఫ్టీ ప్రోగ్రామ్(ఎస్.ఎస్.పి.) ద్వారా రెస్క్యూ టీమ్ సహకారంతో సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ముఖ్య అతిథులుగా తహశీల్దార్ నజీర్ అహ్మద్, ప్రొద్దుటూరు అగ్ని మాపక అధికారి ఏ. రఘునాథ హాజరయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఎలాంటి విఫత్కర పరిస్థితుల్లోనైనా ప్రజలను ప్రాణాపాయం నుండి కాపా డేందుకు సాహసోపేతమైన సహాయక చర్యలతో ఎస్.డి.ఆర్.ఎఫ్. టీమ్ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం ఎస్.డి. ఆర్.ఎఫ్, రెస్క్యూ టీమ్, రెవెన్యూ, ఫైర్ అధికారులు కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎన్.డి. ఆర్.ఎఫ్. ట్రైనింగ్ టీమ్ లీడర్ మహమ్మద్ అలీ, ఆర్.ఐ. నాగ మోహన్ రెడ్డి, ఫైర్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా సాగిన వేలం పాట

ముద్దనూరు మార్చి 24, ప్రభాతవార్త



ముద్దనూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన, జంతు వధశాల వేలంపాట పోటా పోటీగా సాగింది. ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నరసింహులు ఆధ్వర్యంలో ఈ వేలం పాట జరిగింది. మొదట సర్కార్ పాటగా 99 వేలతో మొదలైన వేలంపాట, అనంతరం పాటాదారులు మధ్య పోటాపోటీగా సాగింది. వల్లెపు చిన్న సుబ్బ రాయుడు లక్ష 60 వేల రూపాయల వరకు పాడి జంతువధశాల వేలంపాటను ఖరారు చేసుకున్నాడు. గత సంవ త్సరం ఈ జంతువధశాల వేలం పాట లక్ష 11 వేల వరకు జరిగిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం లక్ష 60 వేల వరకు పాటు నడిచింది.దీంతో ముదునూరు గ్రామ పంచాయతీకి గత సంవత్సరంతో పోలిస్తే జంతువుల శాల వేలంపాటలో 49 వేల రూపాయలు ఎక్కువ వచ్చింది.అయితే శుక్రవారం నాడు నిర్వహించిన బహిరంగ వేలం పాటలకు సంబంధించి బస్టాండ్, సులబ్ కాంప్లెక్స్ వేలం పాటలు, ఈనెల 25వ తేదీకి వాయిదా పడ్డాయి.బస్టాండ్ వేలం పాటకు ఒక్కరు మాత్రమే డిపాజిట్ కట్టి హాజరైనందున, ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు ఈ బస్టాండ్ వేలంపాటను ఈనెల 25వ తేదీకి వాయిదా వేశారు.ఇకపోతే సులబ్ కాంప్లెక్స్ వేలం పాటకు సంబంధించి ఎవరూ డిపాజిట్ కట్టకపోవడంతో ఈ సులబ్ కాంప్లెక్స్ వేలం పాటను కూడా 25వ తేదీకి వాయిదా వేసినట్టు ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహులు వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాసులు, ఆంజనే యులు, మహిళా పోలీసులు హాజరయ్యారు.

# నారాయణలో మాస్టర్ ఓరేటర్ పోటీలు


కడప మార్చి 24, ప్రభాతవార్త



కడప నగరం బి.ఎస్.కాలనీ లోని నారాయణ స్కూల్ విద్యార్థులకు మాస్టర్ ఓరేటర్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, పతకాలు, బహుమతులను కడపజిల్లా పాఠశాలల ఎజిఎం చెన్నకేశవ రాజు అందించి, విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. ముఖ్యఅతిథులుగా వచ్చిన లినారాయణ విద్యాసంస్థల సెంట్రల్ హై స్కూల్ హెడ్ భారతి, రామకృష్ణ శర్మ విద్యార్థు లను అభినందిస్తూ, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ శ్రీ. సంతోష్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రొద్దుటూరులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు మార్చి 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో టిడిపి నియోజక వర్గ ఇన్చార్జి దీన్ని ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ నిత్యవసర అధిక ధరలు డీజిల్ పెట్రోల్ వాటి ధరలపై ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగారుసంక్షేమం పేరుతో రాష్ట్రానికి సంక్షోభంలోకి నెడుతున్న వైనం చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వివిఎస్ ముఖ్య రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు వార్డు ఇన్చార్జ్ ఫిట్టర్ రఫీ రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి అలీబేగ్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్ టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులపై స్పందించని కింది స్థాయి అధికారులు

– అఖిలపక్ష కమిటీ

కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త:



స్పందనలో వచ్చే ఫిర్యాదులపై కింది స్థాయి అధికారులు స్పందించడం లేదని అఖిలపక్ష కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో అఖిలపక్ష కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ. సత్తార్, టీడీపీ నాయకుడు లక్ష్మిరెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనే యులు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు డబ్ల్యూ రాము, అఖిల పక్ష కమిటటీ కన్వీనర్ సీఆర్‌వీ ప్రసాద్, లోక్‌సత్తా నాయకులు దేవర శ్రీకృష్ణ, మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతాధికారులు ఫిర్యాదుదారులను మంచిగానే విచారించి ఫిర్యాదులు గురించి ఎండార్స్ చేసి కింది స్థాయి అధికారులకు పరిశీలించి న్యాయం చేయండని పంపుతారు. కింది స్థాయి అధికారులలో అధికారులు విచారణ పేరుతో సక్రమంగా న్యాయం చేయకపోగా ఎవరి మీద పిర్యాదు కానీ, ఫిర్యాదు చేసి ఉంటే ముద్దాయితో మిలాఖత్ అయి ఫిర్యాదుదారుడికి అన్యాయం చేస్తున్నారన్నారు. ఫిర్యాదుదారుని కలిసి అధికారులు ఎంత మేరకు పరిష్కరించబడిందని తెలియజేసి సంతకం తీసుకోవాలని అఖిలపక్షం కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. త్వరలో ఈ విషయమై జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టరును కలిసి వివరిస్తామన్నారు.

# ఎర్రబ్యాడ్జీలతో నిరసన


కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త:



రాష్ట్ర ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికై రీజనల్ కమిటీ పిలుపు మేరకు కడప డిపోలో ఫస్ట్ సర్వీస్ నుంచి ఎర్రబ్యాడ్జీలతో టీ విరామ సమయంలో గేటు మీటింగ్ చేపట్టి ఎన్ ఎంయూఏ కడప రీజనల్ డిపో గ్యారేజీ కమిటీలు నిరసన తెలిపాయి. కార్యక్రమంలో కడప రీజనల్ ప్రెసిడెంట్ నాగముని, రీజనల్ సంయుక్త కార్యదర్శులు దాస్, రహ్మ తుల్లా, కడప డిపో కార్యదర్శి శ్రీను, ప్రెసిడెంట్ జయరాం, కోశాధికారి టీం బాషా, గ్యారేజీ కార్యదర్శి బాషా, అసిస్టెంట్ సెక్రటరీలు రాయుడు, జబ్బార్, మున్నా, ఫయాజ్, వరదా రెడ్డి, శ్రీధర్, నాగరాజు, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీనివాసరెడ్డిని సన్మానించిన యువత

కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త:



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి గెలుపులో కీలక బాధ్యత నిర్వహించిన పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీని వాస రెడ్డి (వాసు)ని శ్రీనివాసరెడ్డిని యువసేన సభ్యులు ఆయన కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు మొహిద్దీన్ సాబ్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్, నగర ఉపాధ్యక్షులు మహ్మద్ షా, మైనార్టీ నాయకులు సయ్యద్ నాయబ్ యువసేన సభ్యులు జహీర్, బాబి, షేక్షా, సూర్య, నిసార్, సుహైల్, యూసుఫ్, తాజు పాల్గొన్నారు.

# అంకాలమ్మ గుడి ఉత్సవాలు

– బండలాగుడు పోటీల విజేతలకు బహుమతులు

కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త:



కడప నగరంలోని చెమ్ముమియా పేట, తారకరామానగర్, వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ వెనక ఉన్న అంకాలమ్మ గుడి ఉత్సవాలు 22, 23 తేదీల్లో ఘనంగా నిర్వ హించారు. బుధవారం లోక కల్యా ణార్థమైన శాంతి హోమం నిర్వహించారు. గురువారం దేవాలయ ఉత్సవాల సందర్భంగా మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అనంతరం బండలాగుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన ఎద్దుల యజమానులకు నగదు బహుమతి వరుసగా రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెల్లాల లింగారెడ్డి, వల్లెపు రాజు, మురళీ, వేణు, వెంకట సుబ్బారెడ్డి, 44వ డివిజన్ వెల్లాల రామకృష్ణారెడ్డి, నగర ప్రజలు, అమ్మవారి భక్తులు, అమ్మవారి ఆశీస్సులు పొంది ఉత్సవాలలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసీతారామ లక్ష్మణ హనుమ విగ్రహ ప్రతిష్ట


కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త:



కడప నగరంలోని పెద్ద బెస్త వీదిలోని శ్రీ పట్టాభిరామ ఆలయంలో శ్రీసీతా రామ లక్ష్మణ హనుమ సమేత దేవతా పరివార విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. శ్రీ పట్టాభి రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు విజయలక్ష్మి వీరబోయిన నాగభూషణం, టీపీ వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ ఈ ఆలయం వంద సంవత్సరాల చరిత్ర గలదని పతనావస్తకు చేరుకోవడంతో ఆలయం జీర్ణోద్ధరణ కోసం వీధిలోని అందరం కలిసి నూతన ఆలయ నిర్మాణం చేశామని తెలిపారు. బుధవారం నుంచి ప్రారంభించి ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు అహోబిలం మఠ వేదపండితులతో ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమాలకు పుర ప్రముఖు లతో పాటు వైసీపీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# పెద్దల సభలో అడుగుపెట్టిన పంచమర్తి అనురాధ

కడప వైద్యవిభాగం, మార్చి 24, ప్రభాతవార్త:



చేనేత వర్గానికి చెందిన పంచుమర్తి అనురాధ శాసనమండలి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అనూహ్య విజయం సాధించిన సందర్భంగా కడప నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో తెదేపా పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండరామ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా మాసా కోదండరామ్, వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ శాసన మండలి ఎమ్మెల్యే కోటా స్థానానికి జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం సాధించారు. వేడుకల్లో కడప జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర టీఎన్‌టీయూసీ నాయకులు శ్రీను, కడప జిల్లా యాదవ సాధికార సమితి కన్వీనర్ సుబ్బరాయుడు యాదవ్, కడప జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి, పీర్ల గంగాధర్ యాదవ్, కడప మార్కెట్ యార్డు కమిటీ మాజీ డైరెక్టర్ ఖాసీం, కమలాపురం బీసీ సెల్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్, టీడీపీ నాయకులు బొజ్జ ఓబయ్య యాదవ్, బాలకృష్ణకుమార్, శివయ్య, వెంకటసుబ్బయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై హైకోర్టు తీర్పుని స్వాగతిస్తున్నాం

- రేపన శివప్రసాద్

సంబేపల్లి, మార్చి 24ప్రభాతవార్త:

నాలుగేళ్ల క్రితం రాహుల్ గాంధీ బహిరంగంగా సమాజాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన సందర్భంగా ఆయనకు ప్రస్తుతం కోర్టు విధించిన శిక్షను స్వాగతిస్తున్నామని బిజెపి ఓబిసి మోర్చా అన్నమయ్య ఇల్లా అధ్యక్షులు రేపన శివప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోర్టు దృష్టిలో దేశంలోని పౌరులందరూ సమానమని నిరూపితమైందన్నారు. ఎంత పెద్ద వ్యక్తి అయినా నేరం చేస్తే చట్టం నుండి తప్పించుకోలేరని తెలిపారు. మన సమాజం గురించి రాహుల్ గాంధీ చేసిన అనియంత్రిత, అభ్యంతరకరమైన పదజాలాన్ని ఆ రోజుల్లోనే బిజెపి ఖండించిందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇంకా రాచరికం నుండి బయటకు రాలేదా అనే సందిగ్ధం నెలకొంటు ఒదన్నారు. కోర్టు తీర్పుతో అయినా ఓబిసిలపై చిన న్నచూపు విధానాలు మానుకోవాలన్నారు.

# మళ్లీ రోడ్డు ఎక్కిన మురికి నీరు

దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో మురికి నీరు ఎలా వెళ్లాలో తెలియక మళ్లీ రోడ్డు వెంబడి ప్రవహిస్తూ వాహనదారులు, పాదాచారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే కేసీ కాలువ నుంచి పోలీసు స్టేషన్ వరకు గతంలో నిర్మించిన మురికి కాలువ నీరు కేసీ ఉప కాలువలో వెళ్లేది. అయితే పోలీసు స్టేషన్ సమీపంలో రైతులు తమ పొలాల్లోకి మురికి నీరు వస్తోందని అక్కడ అడ్డుకట్ట వేయడంతో ఆ నీరు రోడ్డుపైకి వస్తోంది. గతంలో పంచాయతీ అధికారులు రోడ్డుపైకి వచ్చిన నీరు మళ్లించేందుకు రోడ్డు వెంబడి చిన్న కాలువను ఏర్పాటు చేశారు. అయితే ఆ కాలువకు ఎదురుగా ఉన్న గృహాల వారు తమకు అడ్డంగా ఉందని భావించి ఆ కాలువను మట్టితో పూడ్చారు. దీంతో మురికి నీరు పీఎస్ నుంచి సుమారు 600 మీటర్ల పొడవునా రోడ్డు వెంబడి ప్రవహిస్తోంది. రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. రోడ్డుపైన మురికి నిల్వ చేరడంతో దోమల జాతర మొదలైంది. దోమలు ఎక్కువగా ఉన్నాయని ఈ మురికి నీటితో దోమలను భరించలేకున్నామని ప్రజలు వాపోతున్నారు. మురికి వెళ్లేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

ఖాజీపేట మార్చి 24, ప్రభాతవార్త



ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ నియం త్రణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి, ఏయన్ యం లకు, ఆశా కార్యకర్తలకు టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం ప్రపంచం క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎస్. ముబీన్ మాట్లాడుతూ క్షయ వ్యాధిపట్ల అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండా లని వివరించారు. టీబి వ్యాధికి 6నెలలు వైద్యం తీసుకుంటే నయమౌతుందన్నారు. అనంతరం మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం మాట్లాడుతూ రెండు వారాలుగా దగ్గు, జ్వరం, ఛాతిలో నొప్పి, గళ్ళలో రక్తం పడుట, బరువు తగ్గడం, వంటి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, నిర్ల క్ష్యం చేయకూడదని వారు సిబ్బందికి తెలియజేశారు. డాక్టర్లు,వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముందు టీబి వ్యాధిపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు ముబీన్, అయేషా సుల్తానా, సిహెచ్‌ఓ వెంకట సుబ్బమ్మ, ఎల్ డి కంప్యూటర్ ఉదయ్ కుమార్, ఫార్మసిస్ట్ కేశవయ్య, స్టాఫ్ నర్స్ అనురాధ, ఆయుష్ శాఖ కాపౌండర్ శ్రీనివాసులు,వైద్య సిబ్బంది యం, ఎల్ హెచ్ పిలు (సిహెచ్‌ఓ లు ) ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మారణ అవగాహనా ర్యాలీ

కడప మార్చి 24, ప్రభాతవార్త



డిఎంహెచ్ఓ ఎన్ఎస్ఎస్ వారి పిలుపు మేరకు ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు అవగాహన రాలి నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో ఇంచార్జ్ డిఎం హెచ్ఓ ఉమా మహేశ్వర కుమార్ కాదర్వాలి క్షయ వ్యాధి నివారణ మరియు ఉచిత రోగ నివారణ విదానాలను మరియు ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా వై సావిత్రి మాట్లాడుతూ అదు నాతన పద్దతుల ద్వారా క్షయ వ్యాధి నివారణ చాలా సులభం అని నిర్లక్షం చేస్తే ప్రమాదామని ఎక్కువ రోజులు దగ్గు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా నివారణ మార్గాలను అనుసరించాలని ప్రత్యేకంగా ప్రభుత్వం క్షయ నివారణ కోసం ప్రవేశ పెట్టిన పతకాలను తెలుసుకొని క్షయ వ్యాధి నుండి మనల్ని మనం కాపాడుకోవటమే కాకుండా ఈ వ్యాధి బారిన పడిన అనికులను చైతన్యం చేయవలసిన అవసరం ఉందని వివరించారు. ఎర్రముక్కపల్లి కేంద్రంలో విద్యార్తులు అంగన్వాడీ కార్యకర్తలు, రిమ్స్ డాక్టర్లు ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యారులు క్షయ వ్యాధి నివారణ వాగ్దానాని వినిపించారు. కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ డా విజయ లక్ష్మి ప్రభుత్వ పురుషుల కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి విద్యార్తులు పాల్గొన్నారు.

# రేపు బిసి జనగణనపై రాష్ట్ర సదస్సు

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 24, ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన అధిక సంఖ్య కు లైన బీసీ కులాల జనాభాకు లెక్కలు లేవని తద్వారా బీసీలు దశాబ్దా లుగా సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని బీసీ సమైక్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మి నరసయ్య పేర్కొన్నారు శుక్రవారం శివాలయం వీధిలోని బీసీ సమాఖ్య కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంట లకు ప్రొద్దుటూరు పద్మశాలి కళ్యాణ మండపంలో జరిగే బీసీ జనగణన అవగాహన సదస్సు కరపత్రాలను బీసీ నేతలు విడుదల చేశారు. సదస్సుకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసిం జాతీయ బీసీ జేఏసీ నాయకులు వలిగట్ల రెడ్డప్ప బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు సామాజిక కార్యకర్త డాక్టర్ మల్లెల భాస్కర్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో బిసి సామాఖ్య నేతలు శివనారాయన, బివి రాజు, గుర్రప్ప, కృష్ణయ్య యాదవ్, ఆనంద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రొటోకాల్ పాటించలేదని సీపీవోకు వినతి పత్రం

ఓబులవారిపల్లె, మార్చి 24, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగం ప్రకారం చట్టంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులలో భాగంగా పంచాయతీకి సర్పంచ్ ప్రథమ పౌరుడని భారత దేశానికి రాష్ట్రపతి ప్రథమ పౌరుడిగా బాధ్యత వ్యవహరి స్తారు. అయితే ఇటీవల కాలంలో కొంత మంది నాయకులకు, అధికారులకు అవగాహన ఉందో లేదో అని ఈ చట్టాల గురించి తెలిసినా తెలియనట్లు నటిస్తున్నారో తెలియదు కానీ కొంత మంది పలు చోట్ల దళిత సర్పంచ్‌లను కింది స్థాయి నాయకులను సమావేశాలకు పిలవకుండా ప్రొటోకాల్ పాటించకుండా సమావేశాలు జరుపుతున్నారనే అభియోగాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల జరిగిన మంగంపేట మోడల్ స్కూల్లో ఎంపీ, ఎమ్మెల్యే, ఏపీఎండీసీ ఎండీ, ఛైర్మన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంగంపేట గ్రామ సర్పంచ్ ప్రథమ పౌరుడు అయినప్పటికీ వేదికపైకి పిలవకపోవడం ప్రొటో కాల్ పాటించలేదని సర్పంచ్ మినుకు సుధాకర్, వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, హరినాథ్‌రెడ్డి, గ్రామ పెద్దలు గురువారం ఏపీఎండీసీ సీపీవో వెంకట రమణకు వినతిపత్రం అంద జేశారు. సమావేశం నిర్వహించిన ఏపీఎండీసీ స్కూల్ కాంట్రాక్టర్, మేనే జింగ్ డైరెక్టర్ ఆనందరెడ్డిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి, నారాయణ, కరీముల్లా, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# మద్దిమడుగులో న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, మార్చి 24, ప్రభాతవార్త:

చింతకొమ్మదిన్నె మండలం మద్దిమడుగులో న్యాయవిజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 22వ తేదీ ప్రపంచ నీటి దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. నీటి వనరులను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత, నీటిని వృథా చేయరాదని నీటిని కలుషితం చేయకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం దేశ పౌరులకు అందించిన ప్రాముఖ్యమైన హక్కు. జీవించే హక్కు స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన నీరు పొందడం కూడా ఈ హక్కులో భాగమే అని వివరించారు. ప్రకృతి వనరులు, అడవులు, సరస్సులు, నదులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అన్నారు. ముందస్తు అరెస్టు, రిమాండ్ దశలో న్యాయ సేవల లభ్యత, టెలీ లా యాప్, న్యాయ సహాయ రక్షణ సలహా వ్యవస్థ (ఎల్ఏడీసీఎస్) గురించి వివరించారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది చంద్రకాంతమ్మ, టెలీ లా న్యాయవాది అరుణకుమారి, ప్రజలు పాల్గొన్నారు.

## డిఇఓ రాఘవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వార్త సిబ్బంది



కడప, మార్చి 24 ప్రభాతవార్త :

నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన డి.ఈ.ఓ ఎద్దుల రాఘవరెడ్డి ని వార్త బ్రాంచ్ మేనేజర్ రఘునాథ్ సర్క్యులేషన్ సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు అడ్వర్టైజ్మెంట్ మేనేజర్ గురు ప్రసాద్, అసిస్టెంట్ సేల్స్ ఆఫీసర్ బాబు నాయుడు మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబొకే ఇచ్చి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన తహసీల్దారు, ఎంపీడీవో

పెండ్లిమర్రి, మార్చి 24, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అల్తాఫ్ హుసేన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో పలువురికి దాహాన్ని తీర్చేటటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన మండల మహిళా సమాఖ్య సభ్యులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వెలుగు ఏపీఎం వెంకటేశ్వర్లు, పలువురు సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై ర్యాలీ

దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త:



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సురేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో క్షయవ్యాధిని ముగింపు చేయవచ్చనే అంశంపై వివరించారు. డా,.రాబర్ట్ కోచ్ మార్చి 24 1882లో మైకో బ్యాక్టీరియం అనే బ్యాక్టీరియా ద్వారా క్షయ వ్యాధి కనుగొన్నట్లు తెలిపారు. అందువల్ల ఈ రోజు ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుతున్నట్లు పేర్కొన్నారు. క్షయవ్యాధి పట్ల 7 వాస్తవాలు తెలిపారు. ఇది ధనిక, పేద, లింగ, వర్గ బేధం లేకుండా వస్తుందని ఇది కొన్ని లక్షల మంది ప్రజలను ప్రభావితం చేస్తోందని తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వస్తుందని ఆరు నెలల పాటు మందులు వాడాలన్నారు. ఈ వ్యాధికి ఉచితంగా వైద్య సేవలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వవైద్యాధికారిని డా.వీక్షిత, సిబ్బంది విజయకుమారి, శివరామయ్య,మురళీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వస్త్రస వ్యాపారులు విచారణకు హాజరు

– డిప్యూటీ తహసీల్దార్ రాజేష్ క్రిష్ణ

సిద్దవటం, మార్చి 24, ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వస్త్ర వ్యాపారులు శుక్రవారం విచారణకు హాజరైనట్లు డిప్యూటీ తహసీల్దార్ రాజేష్ క్రిష్ణ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో నోటీసులు ఇచ్చిన 10 మంది వస్త్ర వ్యాపారులు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ 10 మంది వస్త్ర వ్యాపారులు విచారణకకు హాజరై వారి వద్ద ఉన్న దస్త్రాలను సమర్పించారన్నారు. అలాగే వస్త్ర వ్యాపారుల వద్ద నుంచి ఉప్పరపల్లి వీఆర్వో స్టేట్‌మెంట్ రికార్డు చేయడం జరిగిందన్నారు. వారు సమర్పించిన దస్త్రాలను రెవెన్యూ రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని ఆయన తెలిపారు.

## క్షయ వ్యాధిని నిర్మూళిద్దాం


బ్రహ్మంగారి మఠం, మార్చి 24 ప్రభాతవార్త :



జాతీయ క్షయ వ్యాధి నిర్మూళన దినోత్సవం సందర్భంగా శుక్రవారం బి.మఠం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పుర వీధుల గుండా మఠం నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా చేరుకొని మానవహారం నిర్వహించి క్షయ వ్యాధి నిర్మూళనపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా డా॥ సంపత్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు, పెద్దలకు గానీ రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనపడితే వైద్యులను సంప్రదించి గల్ల పరీక్ష మరియు చికిత్స చేయించుకోవాలని సూచించడం జరిగింది. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డా॥ పలనిరాజు, హెల్త్ సూపర్‌వైజర్ రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు, వెంకటసుబ్బయ్య, స్టాఫ్‌నర్సులు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌కు చేరిన పరీక్ష పత్రాలు

దువ్వూరు, మార్చి 24, ప్రభాతవార్త:



ఏప్రిల్ నెల 5వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశ్నా పత్రాలు శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌కు చేరాయి. ప్రశ్నా పత్రాలను దువ్వూరు, పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు సరి చూసుకొని పోలీసు స్టేషన్‌లో భద్రపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు దువ్వూరులో 487 మంది పరీక్షలు రాస్తున్నారని, పుల్లారెడ్డిపేట హైస్కూలులో 187, దువ్వూరు హైస్కూలులో 200 మంది, కస్తూర్బా పాఠశాలలో 104 మంది పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రశ్నా పత్రాలు 6 పరీక్షలకు వచ్చినట్లు తెలిపారు.

## రాహుల్‌గాంధీపై సూరత్ కోర్టు తీర్పు దురదృష్టకరం

వేంపల్లె, మార్చి 24, ప్రభాతవార్త :

రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ సూరత్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకరం అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ తీర్పుపై పైకోర్టుకు అపీలు పోవడం జరుగుతుందన్నారు. పైకోర్టులో శిక్ష రద్దు అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అపీలు చేసుకునేందుకు నెల గడువు ఉందన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథరెడ్డి మృతదేహాన్ని కోవరంగుట్టపల్లెలో ఆయన సందర్శించి నివాళులర్పించారు.

## ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

ఎంపిడిఓ సౌభాగ్యమ్మ

నందలూరు, మార్చి 24 ప్రభాతవార్త



ఎంపిడిఓ కార్యాలయ భవనంలో మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులతో, సచివాలయ కార్యదర్శులతో ఎండల ప్రభావంపై ప్రజలు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపిడిఓ సౌభాగ్యమ్మ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గత 2రోజుల నుంచి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయని వీటివల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉందని ప్రజలకు సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది వాలంటీర్లతో కలిసి అవగాహన ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రజలు కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున త్వరగా వారి కార్యక్రమాలు ముగించుకొని నీడలో ఉండాలని ఎక్కువ ఎండలో ఉండడం వల్ల వడదెబ్బ తగిలి ఇబ్బందులు పడతారన్నారు. ఈ కాలంలో ఎక్కువ ద్రవపదార్థాలను తీసుకునేందుకు ముగ్గు చూపాలని సాధ్యమైనంతవరకు మంచినీరు రోజుకు 8 నుంచి 10 లీటర్లు తాగితే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఏదైనా అత్యవసరం ఉండి బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా తలకు టోపి ధరించి వెళ్లాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు ఎండలో ఎక్కువ తిరగవద్దు అన్నారు. మండలంలో ఉన్న సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికి సూచనలు జారీ చేయాలని ఎంపిడిఓ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు ఉదయశంకర్‌రాజు, ఎంఇఓ గంగిరెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయ, ఎంపిడిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జయప్రదమైన బద్వేలు న్యాయవాద సంఘం ఎన్నికలు

బద్వేలు లీగల్, మార్చి 24 ప్రభాతవార్త :



రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశానుసారము రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న న్యాయవాద సంఘాల ఎన్నికల్లో భాగంగా కడప జిల్లా బద్వేలు న్యాయవాద సంఘం ఎన్నిక శుక్రవారం ఉదయం 10-30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగినది. ఎన్నికల అధికారిగా శ్రీధర్ నాయుడు వ్యవహరించారు. పాత ప్యానల్ అభ్యర్థుల కాల పరిమితి ముగియడం మరియు గత అధ్యక్షుడు అకాల మరణం మరియు ఇదే తరుణంలో న్యాయవాద ఎన్నికలు రావడంతో బద్వేలు న్యాయవాద ఎన్నిక ప్రక్రియ ఈ సారి హోరాహోరీగా జరిగినది. అధ్యక్ష పదవి బరిలో సీనియర్ న్యాయవాది పి.వి. ఎన్.ప్రసాద్, డి.వి.ఎస్.కృష్ణ, జనరల్ సెక్రటరి బరిలో పి.రాజేశ్వరరావు, సూర్య నారాయణ రెడ్డి, మిగతా పదవుల బరిలో సురేష్ తదితర న్యాయవాదులు నామినేషన్ దాఖలు చేసి పోటీలో నిలవగా పి.వి.ఎన్.ప్రసాద్ బద్వేలు బార్ అసోషియేషన్ అధ్యక్షులుగాను, సూర్యనారాయణ రెడ్డి జనరల్ సెక్రటరీగాను, తిరుపతి సురేష్ బాబు ట్రెజరర్‌గాను ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మరియు పాత ప్యానల్ సభ్యులు మాట్లాడుతూ న్యాయవాద సంఘం యొక్క అభివృద్ధికి, పురోభివృద్ధికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి గట్టిగా కృషి చేయాలని మరియు అందరితో సఖ్యత కలిగి వ్యవహరించి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే దశలో నిమగ్నం కావాలని, జూనియర్ న్యాయవాదులకు ఎప్పటికప్పుడు సలహాలు, సంప్రదింపులు ఇస్తూ చేయూతనివ్వాలని పేర్కొన్నారు. పై తెలిపిన విషయాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికైన తాము గట్టిగా న్యాయవాదుల పురోభివృద్ధికై కృషి చేస్తామని ఎంపికైన అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్ తెలియజేశారు.

## ఎంపి, ఎమ్మెల్యే సహకారం అద్భుతం

కోడూరు పంచాయతి అభివృద్ధికి ఆదర్శం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 24 ప్రభాతవార్త



రైల్వేకోడూరు గ్రామ పంచాయతి అభివృద్ధికి ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేసి ఆదర్శ పంచాయతిగా తీర్చిదిద్దనున్నట్లు రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. ఈ సందర్భంగా కోడూరులోని గ్రామ పంచాయతి కార్యాలయంలో సర్పంచ్ పదవి చేపట్టి 2 సంవత్సరాలైన సందర్భంలో ఉపసర్పంచ్ తోట శివసాయి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తిని తీసుకొని ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో పూర్తిస్థాయిలో రైల్వేకోడూరు పంచాయతిని అభివృద్ధికి మారుపేరుగా తయారు చేస్తున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా పారిశుద్యానికి, డ్రైనేజికి, సిసి రోడ్లకు తదితర ముఖ్య అవసరతలను దృష్టిలో ఉంచుకుని కోట్లాది రూపాయలతో కోడూరు పంచాయతి అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామని అన్నారు. రైల్వేకోడూరు ప్రధాన రహదారికి భూగర్భడ్రైనేజికి అయ్యే రోడ్డు అథారటి ద్వారా 15 కోట్ల రూపాయలు మంజూరు అయ్యిందని, అదేవిధంగా పట్టణంలో ప్రధాన రహదారికి మధ్యలో ఉన్న సుందరీకరణ పనులకు దాదాపు 35 లక్షల రూపాయలతో పనులను త్వరలో పూర్తి చేస్తున్నట్లు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు తెలిపారు. ముఖ్యంగా రైల్వేకోడూరును ఇంటిపన్నులు, పలురకాల పన్నులను తమ సిబ్బంది ద్వారా అద్భుతంగా వసూలు చేసి రైల్వేకోడూరు పంచాయతి పన్నులు కట్టడంలో ఆంధ్రప్రదేశ్‌లో 2వ స్థానంలో నిలిపామని వారు అన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు వైఎస్ అన్వర్‌బాషా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్‌తో రైల్వేకోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య, సిహెచ్ రమేష్, నాగేంద్ర, ఇఓ రామసుబ్బారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, సుధీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపసర్పంచ్ తోట శివసాయిని, శివయ్యను పూలమాలలతో, శాలువాలతో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి సన్మానించారు. వీరివెంట రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, కరిముల్లా, లత, రవూఫ్, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చిన్నిక్రిష్ణ

రాజంపేట అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త



క్షయవ్యాధిని నివారించడం ప్రతిఒక్కరు బాధ్యతగా స్వీకరించి అంకితభావంతో పనిచేయాలని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చిన్నిక్రిష్ణ కోరారు. శుక్రవారం ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 నాటికి భారతదేశంలో టిబిని నిర్మూలించడానికి ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని కోరారు. డాక్టర్ సానె శేఖర్ మాట్లాడు తూ 2 వారాల మించి దగ్గు, రాత్రిపూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం లక్షణాలు ఉన్నట్లయితే గల్ల పరీక్ష చేయించుకోవాలని సూచించారు. రాజంపేట టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రతిఒక్క క్షయరోగి ఆశావర్కర్ పర్యవేక్షణలో 6 నెలల పాటు సక్రమంగా మందులు వాడితే టిబి పూర్తిగా నయమవుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ వికాస్, టిబి మెడికల్ ఆఫీసర్ సౌజన్య, డాక్టర్ అశోక్, డాక్టర్ రెహానా, పిల్లి పిచ్చయ్య, టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, గుర్రప్ప, ఫీల్డ్ కోఆర్డినేటర్

## పురాతన దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

జిల్లా దేవాదాయశాఖ అధికారి విశ్వనాథం

చిట్వేలి, మార్చి 24 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని పాత చిట్వేలిలో మట్లి రాజుల కాలంలో నిర్మితమై ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న వరదరాజస్వామి ఆంజనేయస్వామి దేవాలయాల పూర్వ వైభవానికి కృషి చేస్తామని అన్నమయ్య జిల్లా దేవాదాయశాఖ అధికారి విశ్వనాథం పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం తాను మండల పరిధిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి, సోమేశ్వరస్వామి, వరదరాజస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల స్థితిగతులపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టినట్లు తెలియపరిచారు. దేవాలయాల చుట్టూ ఉండే మాడవీధుల్లో సైతం ఇంటి నిర్మాణాలను చేపట్టినట్లు వాటిని తొలగించేందుకై స్థానిక తహశీల్దారుతో కలిసి పూర్తిస్థాయిలో సర్వే చేయిస్తామన్నారు. ఆలయ భూములు కౌలుకు తీసుకున్న వారి సమయం ముగియడంతో తిరిగి దండోరా వేయించాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి రైతులకు భూములు కౌలుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆలయ భూముల్లో ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. గతంలో ఉన్న దేవుడి ఆభరణాలపై అదృశ్యంపై గతంలో నిర్వాహకుల వారిని విచారించి నోటీసులు ఇవ్వాల్సిందిగా సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఆలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సతీష్‌శర్మ, అరవింద్‌శర్మ, మణికంఠ, పాత చిట్వేలి, యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

సర్పంచ్ యనమల సుధాకర్

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 24ప్రభాతవార్త:



వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీరే ్చందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పోరుమామిళ్ళ మేజర్ సర ్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. శుక్ర ఎ ా ం ్ ం చలివేంద్రాన్ని ప్రారంభించిన పోరుమామిళ్ళ మేజ ర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ వేసవి కాలం వచ్చేసిం ది ఎండలు విపరీతంగా ఉన్నాయని ప్రనజలకు ఇబ్బంది కలగకుండా పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలన్నారు. కేవలం పట్టణ ప్రజలే కాకుండా ఈ ప్రాంతంలో ని అన్ని గ్రామాల ప్రజలు పోరుమామిళ్ళకు అవసరార్థమై ఎక్కువ మంది వస్తూ ఉంటారని వారందరూ కూడా ఈ చలివేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవో సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు షరీఫ్, సీతా వెంకటసుబ్బ య్య, ఇమామ్ హుస్సేన్, శెట్టెం ప్రతాప్, కృష్ణంపల్లె కృష్ణారెడ్డి, ప్రొఫెసర్‌బాషా, కృష్ణ,

## సమస్యల పట్ల స్పందించిన సిఎంకు కృతజ్ఞతలు : కన్వీనర్ చెవ్వు

చిట్వేలి, మార్చి 24 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండల సమస్యల పట్ల స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చిట్వేలి మండల కన్వీనర్, ఎంపిపి, ఉపాధ్యక్షులు చెవ్వు శ్రీనివాసులరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం అసెంబ్లి హాలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం, మండల అభివృద్ధి, పెండింగ్ బిల్లులు, ఎఫ్‌డిఆర్ బిల్లులను సిఎం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తాము ఆది నుంచి వైఎస్ఆర్ కుటుంబానికి వీరవిధేయులుగా ఉన్నామని పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తున్నామని కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

## సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్‌కు ఘన సన్మానం

బద్వేలు అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త :



సీనియర్ న్యాయవాది, ఆర్యవైశ్య మహాసభ స్టేట్ లీగల్ సెల్ అడ్వైజర్ పి.వి. ఎన్.ప్రసాద్ శుక్రవారం జరిగిన ఎన్నికలో బార్ అసోషియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం వాసవీ అపార్ట్‌మెంట్‌లో బార్ అసోషియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన పి.వి.ఎన్.ప్రసాద్‌కు వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి సత్యనారాయణ, ఆవోపా కమిటీ మెంబర్ సి.వి.నాగేశ్వరరావు, మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, రిటైర్డ్ ఆర్టీసి ఎంప్లాయ్ చింతకుంట కృష్ణమూర్తితో పాటు పలువురు ఆవోపా కమిటీ సభ్యులు, న్యాయవాదులు బ్రహ్మా రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, ఆర్.ఆర్.వర్మ, రమణారెడ్డి, పత్తి నాగేంద్ర ప్రసాద్, న్యాయవాదులు, ఆర్యవైశ్య ప్రముఖులు శాలువా, పూలమాలతో సత్కరించి స్వీట్ తినిపించి అభినందనలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాన న్నారు. ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

– వీడ్కోలు సభలో ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య

బద్వేలు అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త :



విద్యార్థుల మేథాశక్తికి 10వ తరగతి కీలకం అని, అందుకు విద్యార్థులకు 10వ తరగతిలో ప్రతిభ చూపాలని చిన్న కేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య పేర్కొ న్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే అద్భుత ఫలితాలు సాధ్యం అని, ప్రణాళి కతోనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా చదవాలన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఉందన్నారు. అనంత రం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పూర్వ ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు నిజ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకో వాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలి తాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులతో పాటు గ్రామానికి మంచిపేరు తేవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరి మాదన విజయకుమార్, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, పెంచలయ్య, గంగయ్య, సుబ్బారావు, వరలక్ష్మీ, గౌస్‌బాష, సురేష్, రవి కుమార్, శశిధర్ కుమార్, చెన్నకేశవ రెడ్డి పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో క్రమశిక్షణ పెంపొందుతుంది

- శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- డీఈవో ఎద్దుల రాఘవరెడ్డి వెల్లడి



కడప ఎడ్యుకేషన్, మార్చి 24, ప్రభాతవార్త:

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ, సామాజిక సేవ, దేశభక్తి పెంపొందుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎద్దుల రాఘవరెడ్డి తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లాలోని స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లకు బేసిక్, అడ్వాన్స్ శిక్షణ శంకరాపురంలోని స్కౌట్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌కు చెందిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు అందరూ ఏడు రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బేసిక్ శిక్షణ పొందిన వారే తమ విద్యార్థులకు సక్రమంగా శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి యూనిట్ లీడర్లు అందరూ సేవా భావం కలిగి క్రమశిక్షణతో పని చేయాలన్నారు. స్కౌట్‌కు క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్‌లో చేరాలన్నారు. స్కౌట్ సర్టిఫికెట్ కలిగిన వారికి విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని స్కౌట్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీకర, అసిస్టెంట్ సెక్రటరీ శివప్రసాద్, ట్రెజరర్ రమణయ్య, ఎల్ఓసీలు జి.వెంకటేశ్వర్లు, శంకుంతలమ్మ, సిబ్బంది శివప్రసాద్, రెండు జిల్లాల స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే రాజంపేట మున్సిపాలిటి అభివృద్ధి

మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

రాజంపేట అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త



రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని ప్రజలు, కౌన్సిలర్లు శ్రేయోభిలాషుల సహకారంతోనే మున్సిపాలిటిని అభివృద్ధి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పోలా శ్రీనివాసులరెడ్డి పుట్టినరోజు వేడుకలను మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, వైకాపా కువైట్‌సెల్ నేత ఇలియాస్ తదితరులు పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా తనపై పెట్టుకున్న నమ్మకాన్ని, ప్రేమానురాగాలను జీవితంలో మరచిపోనని పోలా పేర్కొన్నారు. నమ్మినవారి వెంట ఉండడంతో పాటు కేవలం మున్సిపాలిటి అభివృద్ధే తన ప్రధాన అజెండా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, డిఇ ఈశ్వర్‌రెడ్డి, ఎన్‌జిఓ సంఘం గౌరవాధ్యక్షుడు ఒవి శివారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సూరి, విష్ణువర్ధన్‌నాయక్, పెనిగలపాటి పెంచలయ్యనాయుడు, న్యామతుల్లా, మౌనిక, విజయలక్ష్మీ, పార్టీ నాయకులు మనుబోలు వెంకటసుబ్బయ్య, బిల్లా నరేష్, తోట లక్ష్మీనారాయణ, రాజా, డీలర్ సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం పుణ్య కార్యక్రమం

– మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి


బద్వేలు అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త :



అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు అన్నదానం చేయడం మహా పుణ్య కార్యక్రమం లాంటిదని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి అన్నారు. శుక్రవారం పోతుల సుధాకర్ యాదవ్, సతీమణి వీరలక్ష్మి కుమార్తె శిరీష జన్మదిన సందర్భంగా ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలోని అనాధ వృద్ధులకు, షాలోమ్ అనాధాశ్రమంలోని తల్లి, తండ్రి లేని అనాధ పిల్లలకు భోజనం, పండ్లు, తినుబండారాలను మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు, అనాధ పిల్లలకు ప్రతి ఒక్కరూ దయా హృదయంతో ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చరణ్, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలి

పులివెందుల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :



లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి ఎండీయూ ఆపరేటర్లు రేషన్ పంపిణీ చేయాలని తహసీల్దారు మాధవకృష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌లు సూచించారు. పులివెందుల తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ వి మర్శలు లేకుండా రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన వీధుల లోని లబ్ధిదారులకు తూకాలు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గోవింద్‌మోరే, ఆర్ఐ సుజిత్, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేద రైతులకు ఆపద్బాంధవి అఖిల భారత సమన్వయ ఫల పరిశోధనా పథకం

– అన్ని విధాలా రైతులకు అండగా ఉంటాం – శాస్త్రవేత్త నాగరాజు

ఓబులవారిపల్లె, మార్చి 24, ప్రభాతవార్త:



అఖిల భారత అఖిల భారత సమన్వయ ఫల పరిశోధనా పథకం పేద రైతులకు ఆపద్బాంధవి అన్నారు. తిరుపతి శాస్త్రవేత్తలు డా.నాగరాజు మాట్లాడుతూ జాతీయ పథకం ద్వారా కేంద్ర నిధులతో స్వచ్ఛందంగా వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటు అరటి, బొప్పాయి, చీనీ, నిమ్మ, తదితర ఉద్యాన వన పంటలకు అనువుగా ఉండే పెద్ద ఓరంపాడు ఓబులవారిపల్లె పంచాయతీలలో రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో ఉన్న పెద్ద ఓరంపాడు పంచాయతీలో ఎస్సీ దళితులకు పలుమార్లు ఎస్సీ సబ్ ప్లాన్ కింద మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.ముకుందల క్ష్మి, డా.శ్రీనివాసులురెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తదితర వ్యవసాయ పరిశోధన ఉద్యా నాధికారులు తదితరులు పాల్గొన్నారు.